RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in

శుక్ర వారం
03-11-2023
సంపుటి - 08,
సంచిక - 378
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh

CEO & Editor : G. PRUDHVIRAJ

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు వార్త పత్రిక

❍ Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## నేడు ఆర్మూరులో కెసిఆర్ ఆశీర్వాద సభ

కెసిఆర్ సారథ్యమే తెలంగాణకు శ్రీరామరక్ష ● భారీగా ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే జీవన్ రెడ్డి



- ఎన్నికల్లో ఆలోచించి ఓటేయండి
- మీ ఓటుతోనే ఐదేండ్ల భవిష్యత్ ఉంది
- కాంగ్రెస్‌ను నమ్ముకుంటే కరెంట్ కష్టాలు
- కరెంట్ ఉత్పత్తిలో మనది మిగులు రాష్ట్రం
- యాదాద్రి పవర్ ప్లాంట్‌తో మరో 4వేల మెగావాట్లు వస్తాయి
- కర్నాటకలో కూడా 24 గంటలు ఇవ్వడం లేదు
- దేశంలో ఎక్కడా లేని అభివృద్ధి మనదగ్గరే ఉంది
- చెప్పుడు మాటలు విని మోసపోతే గోస తప్పదు
- మిషన్ భగీరథ బ్రహ్మాండంగా విజయవంతం చేసాం
- బాల్కొండ ఆశీర్వాద సభలో సిఎం కెసిఆర్ పిలుపు
- ఎవరు గెలిస్తే లాభమో ప్రజలు ఆలోచించాలి
- పదేళ్లుగా బిఆర్ఎస్ రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి
- దళితులను ఓటుబ్యాంక్ చేసుకున్న కాంగ్రెస్
- దళితుల కోసమే దళితబంధు అమలు చేస్తున్నాం
- కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ దళారుల రాజ్యం తప్పదు
- ఎవరు మంచో..ఎవరు చెడో ఆలోచించి ఓటేయాలి
- నిర్మల్ సభలో సిఎం కెసిఆర్ పిలుపు

5వ పేజీలో...

## బిజెపి మూడో జాబితా వచ్చేసింది

**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల మూడో జాబితాను బీజేపీ విడుదల చేసింది. మొత్తం 35 మందితో కూడిన జాబితాను ప్రకటించింది. ఇప్పటికే రెండు జాబితాలను కమలం పార్టీ వెల్లడించింది. థర్డ్ లిస్టులో కూడా బండారు దత్తాత్రేయ కుమార్తెకు మొండి చెయ్యి ఎదురైంది. అలాగే కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, నాంపల్లి, కంటోన్మెంట్, మల్కాజ్‌గిరి స్థానాలను బీజేపీ నాయకత్వం పెండింగ్‌లో పెట్టింది. జనసేనకు కూడా కొన్ని సీట్లు కేటాయించే అవకాశం ఉంది. దీనిపై ఇంకా క్లారిటీ రాలేదు. అభ్యర్థులు వీరే.. ఆసిఫాబాద్–అజ్మీరా ఆత్మారామ్ నాయక్, బాన్సువాడ–యెండల లక్ష్మీనారాయ, మంథని–చందుపట్ల అనిల్‌రెడ్డి, బోధన్–వద్ది మోహన్‌రెడ్డి, అంబర్‌పేట – కృష్ణాయాదవ్,సికింద్రాబాద్ – మేకల సారంగపాణి,జూబ్లీహిల్స్ – లంకల దీపక్‌రెడ్డి, ముషీరాబాద్ – పూస రాజు, పరిగి– మారుతీ కిరణ్, రాజేంద్రనగర్– తోకల శ్రీనివాసరెడ్డి, ఉప్పల్ – ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, ఎల్బీనగర్ – సామారంగారెడ్డి, సనత్‌నగర్ – మర్రి శశిధర్ రెడ్డి



## ఒకే లక్ష్యంతో ముందుకు సాగితే లక్ష్యం మీ ముంగిట్లో

కెసిఆర్ జీవితమే ఒక ఉదాహరణ ➤ గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సక్సెస్ మీట్‌లో మంత్రి కెటిఆర్

**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** ఒకే లక్ష్యంతో ముందుకు సాగితే విజయం వరిస్తుందని, దీనికి సీఎం కేసీఆర్ జీవితమే ఉదాహరణ అని మంత్రి కేటీఆర్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మారుమూల ప్రాంతంలో పుట్టారని, ముంబైలోని షాపూర్జీ పల్లోంజీ కాంపెనీలో కాంట్రాక్టులు చేశారని చెప్పారు. రాజకీయాల్లో ప్రవేశించిన మొదట్లో సింగిల్ విండో ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారన్నారు. అయినా పట్టుదలతో రాజకీయాల్లో కొనసాగారని తెలిపారు. ఆర్వాత ఎన్నికల్లో గెలిచి మళ్లీ వెనక్కి తిరిగి చూసుకోలేదని వెల్లడించారు. హైదరాబాద్ పార్క్ హయత్‌లో గిరిజన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సక్సెస్ మీట్‌లో మంత్రి సత్యవతి రాథోడ్‌తో కలిసి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గిరిజన పారిశ్రామిక వేత్తలను చూస్తుంటే సంతోషంగా ఉందన్నారు. ఏ కులంలో పుట్టామనేది ముఖ్యం కాదని, అవకాశాలను అందిపుచ్చుకోవడం ప్రధానమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్నివిధాలుగా అండగా ఉంటున్నదని చెప్పారు. భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు కావాలన్నారు. ఎస్టీ ఆంత్రప్రెన్యూర్స్ కోసం ప్రత్యేకంగా ఉత్పత్తుల పార్కు పెడతామని చెప్పారు. చాలా ఎత్తుకు ఎదగాలని కలలు కనాలని, అలాంటివారికి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ఎల్లారెడ్డి మండలంలో ముగ్గురు దళితబంధు లబ్దిదారులు రైస్ మిల్ పెట్టుకున్నారని తెలిపారు. అదేవిధంగా వాటర్‌వర్క్స్‌లో దళితబంధు కింద 150 వాహనాలు ఇచ్చామని వెల్లడిచారు. ప్రభుత్వ సంస్థలతో కలసి పనిచేసేవాళ్లకు పోత్సాహం అందిస్తున్నామని చెప్పారు. వచ్చే నెల 3న మరోసారి విజయం



5వ పేజీలో...

## సిఎం కెసిఆర్‌కు కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంలా మారింది

**జయశంకర్ భూపాలపల్లి, నవంబర్ 2 (సమ సమాజం):** బీఆర్ఎస్ పార్టీకి, సీఎం కేసీఆర్ కుటుంబానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఏటీఎంలా మారిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. గురువారం ఆయన మేడిగడ్డకు వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి జరిగిందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితి ప్రత్యక్షంగా చూశానన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం ఒకటేనని రాహుల్ అన్నారు. ఆ పార్టీలన్నీ బీఆర్ఎస్‌కు అనుకూలంగానే పని చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మీకు ఇచ్చిన హామీలు నెరవేరస్తామన్నారు. దొరల సర్కారును పారదోలి ప్రజల సర్కార్ ను ఏర్పాటు చేయాలని కోరుతున్నానని రాహుల్ పేర్కొన్నారు.



## కాళేశ్వరం కరెప్షన్‌రావు కెసిఆర్

సరైన జాగ్రత్తలు తీసుకోకపోవటంతో కుంగిపోయిన మేడిగడ్డ ప్రాజెక్టు

మేడిగడ్డ పరిస్థితికి సిఎం కెసిఆరే కారణం : రేవంత్‌రెడ్డి



5వ పేజీలో...

## బిసిలను అవమానించిన రాహుల్

ఓటుతోనే రాహుల్, కెసిఆర్‌లకు బుద్ధి చెప్పాలి

బిజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్

**న్యూఢిల్లీ, నవంబర్ 2 (సమ సమాజం):** కేంద్రమంత్రి అమిత్ షా బీసీ సీఎం ప్రకటనపై రాహుల్ గాంధీ అవహేళనతో, చులకన భావంతో మాట్లాడారని బీజేపీ రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ మండిపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ రాహుల్ గాంధీ బీసీలను అవమానపరిచారన్నారు. అవకాశం వచ్చినప్పుడు కూడా కాంగ్రెస్ పార్టీ బీసీలకు అవకాశం ఇవ్వలేదన్నారు. బీసీలు బీజేపీకి దగ్గరవుతారన్న అక్కసుతో రాహుల్ గాంధీ ఈ ప్రకటన చేశారని విమర్శించారు. బీసీలు తమకున్న ఓటు




5వ పేజీలో...

## తెలంగాణ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

అదుపులోనే ఉన్న శాంతిభద్రతలు

కేంద్ర ఎన్నికల సంఘం వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్



5వ పేజీలో...

## ఖమ్మంలో అరాచక పాలన

పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**ఖమ్మం, నవంబర్ 2 (సమ సమాజం):** బీఆర్ఎస్ అభ్యర్థి రెండుసార్లు శాసనసభ్యుడిగా పని చేసి ప్రజలను అనేక ఇబ్బంది పెట్టారని మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యలు చేశారు. గురువారం ఖమ్మంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో మాజీ ఎంపీ మాట్లాడుతూ ఎన్నికలు రాగానే ఆయన గురిగింజను అంటున్నారని ఆయన ఏ సామాజిక వర్గం దగ్గరకు వెళ్తే ఆ సామాజిక వర్గం వాడిగా చెప్పుకునే మనస్థత్వం ఆయనదని విమర్శించారు. అటువంటి వ్యక్తిని ఎన్నుకుంటే ఖమ్మంలో అరాచక పాలన కొనసాగుతుందన్నారు. తుమ్మల వారిపై వీరిపై కేసులు పెట్టమని ఏ రోజు అధికారులను ఆదేశించలేదని చెప్పుకొచ్చారు. అరాచక పాలన నడిపే వ్యక్తి కావాలా?, అభివృద్ధి చేసే వ్యక్తి కావాలా? అని ప్రశ్నించారు. ఇదే జిల్లాకు వచ్చి ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ చాలా అవాకులు పేలారని మాజీ ఎంపీ మండిపడ్డారు.

## మణిపూర్‌లో మళ్లీ ఉద్రిక్తతలు..పోలీస్ అధికారి మృతి

**ఇంఫాల్, నవంబర్ 2 (సమ సమాజం):** ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో మరోసారి ఉద్రితక్త పరిస్థితులు ఏ ర్పడ్డాయి. పోలీస్ అధికారి హత్యపై ఆగ్రహంతో ఉన్న ప్రజలు.. తమకు తుపాకులు , ఆయుధాలు అప్పగించాలంటూ ఏకంగా పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. ఎంత చెప్పినా ఆందోళనకారులు శాంతించకపోవడంతో గాల్లోకి కాల్పులు జరిపారు. ఇదంతా రాజ్‌భవన్,



5వ పేజీలో...

## కొత్తగూడెంలో బిఆర్ఎస్‌కు షాక్

మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు ఆపార్టీకి రాజీనామా



**కొత్తగూడెం, నవంబర్ 2 (సమ సమాజం):** బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పతల ఏడుకొండలు ఆపార్టీకి రాజీనామా చేశారు. తన రాజీనామాను ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావుతో పాటు జిల్లా అధ్యక్షుడికి పంపినట్లు తెలిపారు. అనంతరం వారు

5వ పేజీలో...

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్న లక్ష్మారెడ్డి ఇంటిలో ఐటి అధికారులు సోదాలు

**రంగారెడ్డి, నవంబర్ 2 (సమ సమాజం):** మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్న లక్ష్మారెడ్డి ఇంటిలో గురువారం తెల్లవారుజామున ఐటి అధికారులు సోదాలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మండలం, బహదూర్గుడా గ్రామ శివారులోని లక్ష్మారెడ్డి ఫామ్ హౌస్‌పై ఐటి అధికారుల సోదాలు నిర్వహిస్తున్నారు.



5వ పేజీలో...

# షర్మిలను దూరం పెట్టిన కాంగ్రెస్

**కమ్యూనిస్టులతో తేలని పొత్తులు**

**ఆచితూచి అడుగుల వేస్తున్న నేతలు**



**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** కమ్యూనిస్టులతో కాంగ్రెస్ పొత్తు పొసగడం లేదు. షర్మిల పార్టీని ఇప్పటికే దూరంపెట్టారు. ఆమెతో పొత్తు వల్ల పెద్దగా ఒరిగేది లేదన్న భావనలో కాంగ్రెస్ ఉంది. అందుకే సీట్ల పొత్తును దూరం పెట్టారని సమాచారం. కమ్యూనిస్టులతో పొత్తుకన్నా పొత్తు లేకుండా పోవడమే బెటర్ అన్నట్లుగా కాంగ్రెస్‌లో చర్చ సాగుతోంది. అందుకే సీట్ల పంచాయితీ తేలడం లేదన్న వాదన వినిపిస్తోంది. కమ్యూనిస్టుల ప్రభావం పెద్దగా ఎక్కడా కనిపించడం లేదు. కమ్యూనిస్టులకు టిక్కట్లు ఇచ్చే చోట్ల కాంగ్రెస్ నేతలకు మొడిచేయి చూపాల్సి ఉంటుంది. ఇప్పటికే పలుచోట్ల టిక్కెట్లు దక్కని ఆశావహులు గుర్రుగా ఉన్నారు. అందుకే అసెంబ్లీ స్థానాల కేటాయింపు అంశం ఒకపట్టాన తేలడంలేదు. అయితే పొత్తు ఆశలు దోబూచులాడుతూనే ఉన్నాయి. పొత్తు, సీట్లపై సీపీఐ, సీపీఎం ఏదో ఒక నిర్ణయం వెల్లడించాలనుకునే సమయానికి వాటితో కాంగ్రెస్ సంప్రదింపులకు దిగుతోంది. దీంతో పొత్తు ధర్మం అంటూ వామపక్షాలు తమ నిర్ణయం ప్రకటించడం లేదు. పొత్తుపై కాంగ్రెస్ ఏం చెబుతుందో వేచి చూడాలని సీపీఐ నిర్ణయించింది. వైరా, మిర్యాలగూడ స్థానాలు తమకు కేటాయిస్తే పొత్తుకు సమ్మతించాలని, లేనిపక్షంలో తమ దారి తాము చూసుకోవాలని సీపీఎం నిర్ణయించింది. సీపీఎం నిర్వహించిన రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశంలో దాదాపు కాంగ్రెస్‌తో పొత్తు లేదనే సంకేతాలు ఇచ్చింది. కానీ బుధవారం నిర్వహించిన రాష్ట్ర కమిటీ సమావేశంలో మాత్రం ఒకడుగు వెనక్కి వేసింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క... తమ్మినేనికి ఫోన్ చేసి పొత్తులపై తమ పార్టీలో చర్చిస్తున్నామని, స్పష్టత వస్తుందని చెప్పడంతో సీపీఎం బుధవారం తన నిర్ణయం ప్రకటించలేదు. గురువారం కూడా కాంగ్రెస్ స్పష్టత ఇవ్వకపోతే ఒంటరిగానే ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించింది. ఇదే సమయంలో కాంగ్రెస్‌తో సీపీఐకి పొత్తు కుదిరితే... సీపీఐ పోటీ చేసే స్థానాల్లో తమ పార్టీ పోటీలో ఉండదని తమ్మినేని అన్నారు. మరోవైపు సీపీఐ రాష్ట్ర కమిటీ సమావేశం అనంతరం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ తుది జాబితా ప్రకటించే వరకూ వేచి చూస్తామని, ఆ తరువాతే తమ నిర్ణయం ఉంటుందని స్పష్టం చేశారు. పొత్తుల కోసం పాకులాట ఎందుకంటూ ఇలాంటి చర్యలతో ప్రజల్లో పలుచన అవుతున్నామని, పార్టీ ప్రతిష్ఠ కూడా దెబ్బతింటుందని కొందరు నేతలు ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. పొత్తులో భాగంగా సీపీఐకి ఇవ్వాలనుకున్న చెన్నూరులోనూ తమ పార్టీ అభ్యర్థినే నిలపాలన్న నిర్ణయానికి కాంగ్రెస్ వచ్చినట్లు తెలుస్తోంది. వివేక్ వెంకటస్వామి తన కుమారుడు వంశీతో పాటుగా కాంగ్రెస్‌లో చేరడమూ దీనికి బలం చేకూరుస్తోంది. ఈ స్థానం నుంచి వంశీని బరిలోకి దించనున్నట్లు చెబుతున్నారు. పొత్తులో భాగంగా సీపీఐకి కొత్తగూడెం, చెన్నూరు, సీపీఎంకు మిర్యాలగూడ, వైరా సీట్లను తొలుత కాంగ్రెస్ ప్రతిపాదించినట్లు వార్తలు వచ్చాయి. ప్రతి సీటూ కీలకమైన పరిస్థితుల్లో వామపక్షాలకు చెరొకటి చొప్పున రెండు సీట్లు ఇస్తే చాలంటూ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం అధిష్ఠానం వద్ద వాదన వినిపించినట్లు సమాచారం. అధిష్ఠానమూ గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం వల్లే చెన్నూరు సీటుకు వంశీ పేరును పరిగణనలోకి తీసుకున్నట్లు చెబుతున్నారు. వంశీకి సీటు కేటాయింపూ లాంఛనమేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అయితే సీపీఐకి వేరే సీటును కేటాయిస్తారా.. లేక సీపీఐకి కొత్తగూడెం, సీపీఎంకు మిర్యాలగూడ స్థానాలు కేటాయిస్తారా అన్నది ఒకటి, రెండు రోజుల్లో తేలనుందని చెబుతున్నారు. మొత్తంగా కమ్యూనిస్టులతో స్నేహపూర్వకంగా ముందుకు సాగాలని కాంగ్రెస్ భావిస్తోంది.

# టిక్కెట్ల విషయంలో నమ్మించి మోసం చేశారు :నారాయణ



**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** చెన్నూరు టికెట్ వ్యవహారంపై సీపీఐ నేత నారాయణ అసహనం వ్యక్తం చేశారు. నిశ్చితార్థం అయిన తర్వాత అందమైన అమ్మాయి గానీ, అబ్బాయి గానీ దొరికితే లగేస్కుని పోవడం వ్యక్తి జీవితంలో అక్కడక్కడా జరగొచ్చేమో.. మరి వ్యవస్థను కాపాడే తాజా రాజకీయాలలో కూడా జరిగితే ఎలా? అంటూ కాంగ్రెస్ పార్టీని ఉద్దేశిస్తూ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆగ్రహం వ్యక్తంచేశారు. విపక్షాల పొత్తులో భాగంగా కొత్తగూడెం, చెన్నూరు టికెట్లను సీపీఐకి కేటాయించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే పెద్దపల్లి మాజీ ఎంపీ, బీజేపీ నేత వివేక్ బుధవారం హస్తం గూటికి చేరారు. దీంతో ఆయన కుమారుడు వంశీ.. చెన్నూరు ఆశావహుల జాబితాలో ఉన్నారు. వంశీకే టికెట్ ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నిర్ణయించినట్లు తెలుస్తున్నది. నేపథ్యంలో సీపీఐ నారాయణ ట్వీట్ చేశారు.

# భారత్, బంగ్లాదేశ మధ్య రైల్వే లైన్



**అగర్తల, నవంబర్ 2 (సమ సమాజం):** భారత్, బంగ్లాదేశ్ మధ్య మూడు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని నరేంద్ర మోడీ, బంగ్లా పీఎం షేక్ హసీనాతో కలిసి బుధవారం వర్చువల్ గా ప్రారంభించారు. ఖుల్నా- మోంగ్లా పోర్ట్ రైల్వే లేన్, త్రిపురలోని అగర్తల–బంగ్లాదేశ్ బార్డర్ లోని అఖౌరా క్రాస్ బార్డర్ రైల్వే లింక్, ఆ దేశంలోని రాంపాల్ లో మైత్రీ సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ రెండో యూనిట్‌ను ఇద్దరు ప్రధానులు ఓపెనింగ్ చేశారు. బంగ్లాదేశ్ చేపట్టిన ఈ 3 ప్రాజెక్టులకు మన దేశం సాయం అందిస్తోంది. క్రాస్ బార్డర్ రైల్వే ప్రాజెక్టు ఇరు దేశాల మధ్య వాణిజ్యం, ట్రాన్స్‌పోర్ట్ ను మరింత పెంచనుంది. గంగాసాగర్ స్టేషన్ నుంచి నిశ్చింతపూర్ రైల్వే స్టేషన్ వరకు ట్రయల్ రన్ ను అధికా రులు ఇప్పటికే పూర్తి చేశారు. ప్రాజెక్టుల ప్రారంభం తర్వాత మోడీ మాట్లాడారు. త్రిపురలోని నిశ్చింతపూర్ నుంచి బంగ్లాలోని గంగాసాగర్ ను కలిపే రైల్వే లైన్(అగర్తల–అఖౌర)ను ప్రారంభించిన ఈ క్షణం చరిత్రాత్మకమని అన్నారు. ఈశాన్య భారత్, బంగ్లాదేశ్ మధ్య చేపట్టిన మొదటి రైల్వే లింక్ ప్రాజెక్ట్ ఇదేనని చెప్పారు. బంగ్లాదేశ్ అభివృద్ధికి సాయం చేయడంలో అతిపెద్ద భాగస్వామిగా భారత్ నిలవడం గర్వంగా ఉందన్నారు. కాగా, ఈ ప్రాజెక్టులు ఇండియా, బంగ్లా మధ్య మౌలిక సదుపాయల అభివృద్ధి సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాయని షేక్ హసీనా అన్నారు. ఇవి భారత్ తో తమకున్న బలమైన స్నేహ బంధాన్ని చాటి చెబుతున్నాయని తెలిపారు. పొరుగు దేశాలతో మంచి సంబంధాలు దేశాభివృద్ధిని స్పీడప్ చేస్తాయని నిరూపించామని, ఇది ప్రపంచానికి ఒక ఉదాహరణ అన్నారు. భారత్, బంగ్లా మధ్య సంబంధాలు పరస్పర సాయానికి, అరుదైన స్నేహానికి నిదర్శమన్నారు. అగర్తల–అఖౌర క్రాస్ బార్డర్ లింక్ ప్రాజెక్టు కోసం మనదేశం రూ.393 కోట్లు గ్రాంట్ సాయంగా బంగ్లాకు అందజేసింది. ఈ ప్రాజెక్టు ద్వారా ఢాకా మీదుగా అగర్తల, కోల్?కతా మధ్య దూరాన్ని 1600 కిలోమీటర్ల నుంచి 500 కిలోమీటర్లకు తగ్గిస్తుంది.

# ప్రతిపక్షాల మాటలను విని మోసపోవద్దు

శంకర్‌నాయక్



**మహబూబాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** కొత్త బిచ్చగాడు పొద్దు ఎరగడన్నట్టు కొత్త కొత్త నాయకులు మీ ముందుకు వస్తారని, వారి మాటలు నమ్మి మోసపోవద్దని గుర్తు చేసారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం గూడూరు మండలం దామరవంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలతో పాటు ఎదామరవంచ ఎంపీటీసీ నునవత్ స్వాతి రవి నాయక్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గాదె వెంకట్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ నునావత్ ఈర్యా, గ్రామ మహిళ అధ్యక్షురాలు భూక్య పద్మ, గ్రామ వార్డు సభ్యులు, తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడుతూ..బీఆర్ఎస్ గెలుపు కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సూచించారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యుడిగా భావించి, భవిష్యత్తులో సముచిత స్థానం గౌరవం ఇస్తానని తెలిపారు. దామరవంచ గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని, కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పని చెయ్యాలని సూచించారు, రానున్న 28 రోజుల్లో పార్టీ కోసం కష్టపడండి, వొచ్చే 5 సంవత్సరాలు పార్టీ మీకోసం కష్టపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అరే వీరన్న, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, జిల్లా జడ్పీ కోఆప్షన్ ఎండీ ఖాసీం, మండల అధ్యక్ష కార్యదర్శులు, వెంకట్ కృష్ణారెడ్డి, నూకల సురేందర్, ముక్క లక్ష్మణ్ రావు, సంపత్ రావు, కోడి రవి, ఉప సర్పంచ్ సత్తి రెడ్డి, గాదె నరసింహ రెడ్డి, రాఘవ రెడ్డి పాల్గొన్నారు. మహబూబ్‌నగర్‌లో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ చేరికలు రాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ప్రతిపక్షాలు ఖాళీ అవుతున్నాయని మంత్రి శ్రీనివాస్ గౌడ తెలిపారు. కాంగ్రెస్, బిజెపి వల్ల దేశానికి ఎలాంటి ప్రయోజనం లేదని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి విజయ్ ప్రసాద్ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆయనకు గులాబీ కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఉన్నత 70 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న కాంగ్రెస్, బిజెపి వల్ల ప్రజలు కనీస వసతులకు కూడా నోచుకోలేదని అన్నారు. రెండు ప్రధాన పార్టీలు కలిసి ప్రాంతీయ పార్టీలు ఎదగకుండా చేస్తున్నట్లు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తన కేడర్ కు అన్యాయం చేయడం వల్లే ఆ పార్టీ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ వల్లే రాష్ట్రానికి మేలు జరుగుతుందని, అందుకే ప్రజలంతా కారు గుర్తుకు ఓటేసి ఘన విజయం సాధించేందుకు కృషి చేయాలని కోరారు.

# నేడు ఆర్మూరులో కెసిఆర్ ఆశీర్వాద సభ



(మొదటి పేజి తరువాయి) **నిజామాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** ఎన్నికల ప్రచారంలో ఇప్పటికే జోరు పెంచిన సిఎం కెసిఆర్ ఉమ్మడి నిజామాబద్ జిల్లాలో ప్రచారం ఉధృతం చేస్తున్నారు. ఎన్నిక ప్రచారంలో భాగంగా ఈ నెల 3న ఆర్మూర్ పట్టణంలోని ఆలూర్ బైపాస్ రోడ్డులో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. కెసిఆర్ సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆర్మూర్ మండలం అంకాపూర్ గ్రామంలోని ఎమ్మెల్యే నివాసంలో ప్రజా ప్రతినిధులు , నాయకులు, కార్యకర్తలతో ప్రజా ఆశీర్వాద సభకు జన సమీకరణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. సభకు గ్రామాల నుంచి ప్రజలను అధిక సంఖ్యలో తరలించాలని సూచించారు. అనంతరం సీఎం కేసీఆర్ భారీ బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి పరిశీలించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను గత పదేండ్లలో కెసిఆర్ ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి జీవన్ రెడ్డి అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు నిర్మించామన్నారు. వందల కోట్ల రూపాయలతో ప్రతి గ్రామాన్ని, పట్టణాలను ఎంతో అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. ఎన్నికలు రావడంతో కాంగ్రెస్, బీజేపీ నాయకులు మాయమాటలు చెబుతున్నారని, వారిని నమ్మి మోసపోవద్దన్నారు. సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌కు శ్రీరామరక్షని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాయమాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. మాయమాటలు చెప్పే కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తమ ఓట్ల ద్వారా తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ, మ్యానిఫెస్టోలోని పథకాలు ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించారు. ఆర్మూరు గడ్డ పై బీఆర్ఎస్ జెండా ఎగురడం ఖాయమని అన్నారు. సీఎం కేసీఆర్ పాలనే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని, ప్రతి పక్షాల కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరి అవుతుందన్నారు. ప్రజలు ఏ ప్రభుత్వం మంచి చేసింది.. చేస్తుందో ఆలోచన చేసి ఓటు వేయాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీకే ఓటేయ్యండి జడ శ్రవణ్ కుమార్



**అమరావతి, నవంబర్ 2 (సమ సమాజం):** ఐదవ తేదీ సాయంత్రం ఐదు గంటలకు తెలంగాణ కాంగ్రెస్ ముఖ్య నేతలతో జై భీమ్‌రావ్ భారత్ పార్టీ అధినేత జడ శ్రవణ్ కుమార్ సమావేశం కానున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చే విషయంపై ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమావేశమై తమ నిర్ణయాన్ని శ్రవణ్ కుమార్ ప్రకటించారు. ఈ దేశాన్ని రాజ్యాంగాన్ని మతతత్వ పార్టీల నుంచి రక్షించాలంటే సెక్యులర్ భావజాలాన్ని గౌరవించే పార్టీలు ప్రభుత్వాలను ఏర్పాటు చేయాలని మరోసారి జై భీమ్ అధినేత పిలుపునిచ్చారు. తెలంగాణలో నవంబర్ 30న జరిగే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ, బీఆర్ఎస్, జనసేనకు వ్యతిరేకంగా శ్రవణ్ కుమార్ ప్రచారం చేయనున్నారు. తెలంగాణ తెచ్చిన, ఇచ్చిన పార్టీని గెలిపించాల్సిన బాధ్యత తెలంగాణ ప్రజలకు ఉందని మరొకసారి శ్రావణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం సాయంత్రం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మీడియా కమిటీ చైర్మన్ కుసుమ కుమార్‌తో శ్రావణ్ కుమార్ భేటీ కానున్నారు. ఎస్సీ, ఎస్టీ, క్రిస్టియన్, ముస్లిం రాజ్యాంగాన్ని ప్రేమించే వ్యక్తులందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని మరోసారి పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్‌లోకి పెరుగుతున్న వలసలు

**బిఆర్ఎస్ ఓటమి లక్ష్యంగా కాంగ్రెస్ ప్లాన్**

**హైదరాబాద్. నవంబర్ 2 (సమ సమాజం):** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం తక్కువగా ఉండటం.. రోజులు దగ్గర పడడంతో రాజకీయ పార్టీల్లో జోరు పెరిగింది. ప్రధానంగా ఎలాగైనా అధికారంలోకి రావాలన్న పట్టుదలతో కాంగ్రెస్ పనిచేయడంతో రాజకీయ పరిణామాలు మారిపోతున్నాయి. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్న భావనలో ఉన్న నేతలు తమ ఉన్న పార్టీలను వదిలి కాంగ్రెస్‌లో చేరిపోతున్నారు. ఈ క్రమంలో బిజెపి మరింత బలహీనపడిపోతోంది. బిజెపితో లాభం లేదన్న భావనలో నేతలు ఉన్నారు. దీంతో నేతలు ఎవరు ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో.. ఎక్కడికి జంప్ అవుతారో తెలియని పరిస్థితి. ఈసారైనా టికెట్ దక్కుతుందేమో.. అధినేత కనికరిస్తారేమో అని ఎదురుచూసిన నేతలు పార్టీ హైకమాండ్ కనీసం పట్టించుకోకపోవడంతో ఇక చేసేదేమి లేక పక్కచూపులు చూస్తున్నారు. ఎన్నికల ముందు అధికార పార్టీలోకి భారీగానే చేరికలు ఉంటాయన్నది జగమెరిగిన సత్యమే. అయితే.. ఇక్కడ ట్విస్ట్ ఏమిటంటే అధికార బీఆర్ఎస్ నుంచి, ప్రతిపక్ష బీజేపీ పార్టీల నుంచి ఊహించని రీతిలో నేతలంతా కాంగ్రెస్‌లోకి క్యూ కట్టేస్తున్నారు. తాజాగా వివేక వెంకటస్వామి కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారు. నాగం తదితరులు బిఆర్ఎస్‌లో చేరారు. అటుఇటుగా చేరికలు కొనసాగుతున్నాయి. ఇటువారు అటు..అటువారు ఇటు అన్నట్లుగా సాగుతోంది. ఇప్పటికే ఈ రెండు పార్టీలకు చెందిన ముఖ్య నేతలు కండువాలు కప్పుకోగా.. తాజాగా బీజేపీ నుంచి కొందరు,బీఆర్ఎస్ నుంచి మరికొందరు బిగ్ షాట్‌లు హస్తం గూటికి చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు. దీనికితోడు రాహుల్ గాంధీ హైదరాబాద్‌లో చేరికలకు పదను పెడుతున్నారని సమాచారం వస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఓ వెలుగు వెలిగిన నేతలంతా కాంగ్రెస్‌లో చేరేందుకు ఉత్సుకత చూపుతున్నారు. బిజెపి నుంచి బిఆర్ఎస్‌లో చేరిన మోత్కుపల్లి నర్సింహులు మరోమారు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలు అయితే మారారు కానీ.. ఏళ్లు గడుస్తు న్నా కొందరికీ ఎలాంటి ప్రాధాన్యత దక్కలేదనే ఆరోపణలు మాత్రం అభిమానుల నుంచి వస్తున్నాయి. 2023 ఎన్నికల్లో అయినా తమను గుర్తించి టికెట్లు ఇవ్వడం లేకుంటే కనీస ప్రాధాన్యత అయినా పార్టీ పెద్దలు ఇస్తారని భావించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో ఇక కాషాయ కండువా కప్పుకున్న వారు, లాభం లేదనుకున్నవారు కారు దిగేయాలని భావించారు. సరిగ్గా ఈ పరిస్థితుల్లోనే ఒకప్పుడు కలిసి పనిచేసిన తన మిత్రులతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి టచ్‌లోకి వెళ్లారు. ఆయా నియోజక వర్గాల్లో హవా ఎలా ఉంది..? టికెట్ ఇస్తే పరిస్థితి ఏంటి..? గెలిచే అవకాశాలు ఏ మాత్రం ఉన్నాయనే విషయాలను నిశితంగా లెక్కలేసి మరీ కాంగ్రెస్ అధిష్టానం వారిని పార్టీలోకి తీసుకుంటోంది. ఇకపోతే ఇప్పటికే బీఆర్ఎస్‌లో పరిస్థితులు సర్లేకపోవడంతో తుమ్మల కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న సంగతి తెలిసిందే. మొత్తానికి చూస్తే.. ఎన్నికల ముందు కాంగ్రెస్‌లోకి మాత్రం చేరికలు భారీగానే సాగుతున్నాయ్.

# కెసిఆర్ అండతో బాల్కొండ బంగారు తునక

**ఆశీర్వాద సభలో మంత్రి వేముల ప్రశాంతరెడ్డి**

**నిజామాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** బాల్కొండను సీఎం కేసీఆర్ బంగారు తునక చేశారని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. కాళేశ్వరం జలాలతో జిల్లాలను సస్యశ్యామలం చేశారు. మిషన్ కాకతీయ పథకంలో జిల్లాలోని చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయని అన్నారు. రూ.వెయ్యి కోట్లతో బాల్కొండ నియోజకవర్గంలో రోడ్లను అద్దంలా చేసుకున్నామని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిఅన్నారు. గురువారం బాల్కొండలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశామన్నారు. బాల్కొండలో పదిహేను వందల డబుల్ బెడ్ రూం ఇండ్లు నర్మించామని మరిన్ని డబుల్ బెడ్ రూం, గృహలక్ష్మి ఇండ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మరో మూడు చోట్ల సబ్‌స్టేషన్‌లు కేటాయించాలన్నారు. కొత్తగా బీడీలు చేసే వారికి పింఛన్ ఇప్పించాలని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వేల్పూర్‌లో జూనియర్ కాలేజీని ఏర్పాటు చేయాలని, భీంగల్ నింబాచల లక్ష్మీనరసింహా స్వామి దేవాలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ చుట్టుపక్కల పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నారు. బాల్కొండ నియోజకవర్గాన్ని బంగారు తునక చేసిన సీఎం కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

# మార్చిలో టెన్త్ పరీక్షల నిర్వహణ

**నవంబర్ 17 లోగా పరీక్షఫీజు చెల్లింపు**

**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** రాష్ట్రంలో పదో తరగతి వార్షిక పరీక్షల ఫీజు షెడ్యూల్ విడుదలైంది. వచ్చే ఏడాది మార్చిలో టెన్త్ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో పది చదువుతున్న విద్యార్థుల నుంచి వార్షిక పరీక్షల ఫీజు వసూళ్లు చేయాలని ప్రభుత్వ పరీక్షల డైరెక్టర్ ఒక ప్రకటన విడుదల చేశారు. నవంబర్ 17వ తేదీ లోపు విద్యార్థులు ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. రూ. 50 ఆలస్య రుసుముతో డిసెంబర్ 1 వరకు, రూ. 200తో డిసెంబర్ 11, రూ. 500 ఆలస్య రుసుముతో డిసెంబర్ 20వ తేదీ వరకు ఫీజు చెల్లించొచ్చు. రెగ్యులర్ విద్యార్థులు రూ. 125, మూడు సబ్జెక్టులు, అంత కంటే తక్కువ సబ్జెక్టులు ఫెయిలైన వారు రూ. 110, మూడు కంటే ఎక్కువ సబ్జెక్టులు ఫెయిలైన వారు రూ. 125, వొకేషనల్ విద్యార్థులు రూ. 60 చెల్లించాల్సి ఉంటుంది.

# తిరుమల ఘటనపై రోజాపై విమర్శలు

**తిరుమల, నవంబర్ 2 (సమ సమాజం):** మంత్రి రోజా.. తాను చెప్పిందే వేదం.. తాను చేసిందే శాసనం అనుకునే టైప్. ఇక తిరుమల వెంకన్న సన్నిధికి నెలకు ఒకసారైనా వెళ్లి రావడం గత కొంతకాలంగా ఆనవాయితీ అయిపోయింది రోజాకు.వెళితే వెళ్లారు కానీ ఆలయ పవిత్రతను కాపాడాలి కదా. పైగా దేవుడిపై అపారభక్తి అని.. వెంకన్నకు నమస్కరించనిదే తన దినచర్య ప్రారంభం కాదని చెబుతుంటారు. అలాంటి రోజా శిలువ గుర్తును తన మెడలో వేసుకున్న పర్సనల్ ఫోటోగ్రాఫర్‌తో తిరుమలలో హల్‌చల్ చేశారు. గొల్ల మండపం వద్ద సదరు ఫోటోగ్రాఫర్‌తో ఫోటోలు తీయించుకుని మురిసి పోయారు. ఇక రోజా దర్శనానికి వెళ్లడంతో సదరు ఫోటోగ్రాఫర్ అక్కడున్న మీడియా వారితో కాసేపు మాట్లాడాడు. ఆ సమయంలో వారంతా అతని మెడలోని శిలువ గుర్తుని చూసి అవాక్కయ్యారు. విషయాన్ని గమనించిన సాధారణ భక్తులు సైతం మండిపడుతున్నారు. మంత్రికి సంబంధించిన వ్యక్తి అయితే మాత్రం నిబంధనలకు పాతరేస్తారా? అంటూ ఫైర్ అవుతున్నారు.

# రైల్ నిలయం భవనానికి గోల్డ్ రేటింగ్ అవార్డు



**సికింద్రాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయాల రైల్ నిలయం భ వనానికి.. ఇండియన్ గ్రీన్ బల్డింగ్ కౌన్సిల్ గోల్డ్ రేటింగ్ అవార్డును ప్రకటించింది. ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ ద్వారా ఈ భవనం ఇంతకుముందు గోల్డ్ రేటింగ్‌ను సాధించగా నిర్దేశిరచిన అన్ని ప్రమాణాలను మళ్లీ పాటించినందుకు గోల్డ్ రేటింగ్ ను తిరిగి ధ్రువీకరించారు. దీంతో ఈ సర్టిఫి కేషన్ జులై 2023 నుంచి మూడేళ్ల పాటు పొడిగించారు. భవనానికి ఐజీబీసీ గోల్డ్ రేటింగ్ వ్యర్థ నీటి శుద్ధి, వర్షపు నీటి సంరక్షణ, ఘన వ్యర్థాల నిర్వహణ, పర్యావరణ అనుకూలమైన గార్డెనింగ్, వి ద్యుత్ శక్తి ఆదా, ఉత్పత్తి, నివాసితుల సౌకర్యాలు, భవన కార్యకలాపాలు, నిర్వహణ లాంటి వివిధ నీటి సంరక్షణ, పొదుపు చర్యలను సక్రమంగా పాటించారు. దీంతో పాటు ఈ రేటింగ్ కోసం నిర్దేశి ంచిన ఆరు ప్రమాణాలైన స్థిరమైన స్టేషన్ సౌకర్యం, ఆరోగ్యం, పరిశుభ్రత, పారిశుధ్యం, ఇంధన సామర్థ్యం, నీటి సామర్థ్యం, స్మార్ట్, గ్రీన్ చొరవ, ఆవిష్కరణ, అభివృద్ధి లాంటి అంశాలను ఆధారంగా చేసుకుని అవార్డులు ఇస్తున్నారు. సర్టిఫికేషన్‌ను మరో మూడేళ్ల పాటు పొడిగించారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ జిబీసీ నుంచి గోల్డ్ రేటింగ్‌ను పొందడంలో హరిత పద్ధతులను సమర్థవంతంగా నిర్వహిస్తున్న హైదరాబాద్ డివిజన్ అధికారులు, దక్షిణ మధ్య రైల్వే ప్రధాన కార్యాలయ అధికారులను అభినందించారు.

# డిసెంబర్ 3న ఉప ఎన్నిక విజయమే మళ్ళీ రిపీట్ అవుతుంది

బీజేపీ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి జమున



**కరీంనగర్, నవంబర్ 2 (సమ సమాజం):** కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలంలోని వంతడుపుల గ్రామంలో బీజేపీ పార్టీ అభ్యర్థి ఈటల రాజేందర్ సతీమణి ఈటల జమున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈటల జమున మాట్లాడుతూ.. ఈటల రాజేందర్ కు తప్ప వేరే పార్టీకి ఓటు వేసే ప్రసక్తి లేదని ప్రజలు అంటున్నారన్నారు. కష్ట సుఖాల్లో ఆదుకున్న ఈటలకు ఓటు వేసి ముఖ్యమంత్రిగా చూడాలనుకోవడం సంతోషంగా ఉందని ఆమె వ్యాఖ్యానించారు. రెండు చోట్ల పోటీ చేస్తానాన్న ఈటలకు రెండు ప్రాంతాలు రెండు కళ్లలాంటివి అన్నారు. మా సారూ గెలువాలే, ముఖ్యమంత్రి సీట్లో కూర్చోవాలానేది ప్రజల నినాదమని, ఈటల రాజేందర్ నియోజక వర్గంలో లేకున్న ప్రజల కష్ట సుఖాల్లో నేను తోడు ఉన్నానన్నారు. మేమంటే హుజురాబాద్ ప్రజలకు ఇష్టం, వారంటే మాకు ఇష్టమన్నారు. కాబట్టే ఈటలను ఏడు సార్లు గెలిపించారని ఆమె వ్యాఖ్యానించారు. డిసెంబర్ 3న ఉప ఎన్నిక విజయమే మళ్ళీ రిపీట్ అవుతుందని ఈటల జమున ధీమా వ్యక్తం చేశారు.

# స్వప్రయోజనాలకోసం పార్టీలు మారుతున్న జంపింగ్ జంపాగ్‌లు

చివరి నిమిషంలో గోడ దూకుతున్న నేతలు

గోడదూకే నేతలతో మూడు పార్టీలకు తలనొప్పులు

ఆశించిన టిక్కెట్లు రాకపోవటంతో వేరే పార్టీలకు మారుతున్న వైనం

మూడు పార్టీలకు పెద్దస్థాయిలో ఓటు బ్యాంకుకు దెబ్బ



**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** తెలంగాణ ఎన్నికల్లో చిత్ర విచిత్రలు చోటుచేసుకుంటున్నాయి. ఉదయం ఒక పార్టీ కండువా కప్పుకున్న నేతలు సాయంత్రం కల్లా ఆపార్టీలో ఉంటాడనే నమ్మకం లేకుండాపోయింది. దీంతో తెలంగాణ బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి మూడు పార్టీలకు వీరి తీరుతో తీవ్ర తలనొప్పిగా మారింది. పార్టీలను నమ్ముకుని ఉండి ఎంఎల్ఎ టిక్కెట్లు తమకే వస్తాయనికొని చివరకు ఆశించిన చోట్ల టిక్కెట్లు రాకపోవటంతో వేరే పార్టీలకు మారుతున్నారు. దీంతో అప్పటి వరకు వారితో ఉన్న కార్యకర్తలు అయోమయంలోకి పడిపోతున్నారు. మొన్నటి వరకు వేరేపార్టీలకు వ్యతిరేకంగా పనిచేస్తూ ఆ పార్టీ నేతే పార్టీ మారిన తరుణంలో ఆయనతోపాటు వెళ్లి పనిచేయాలా లేకపోతే పార్టీని నమ్ముకుని అదే పార్టీలో ఉండాలే అర్థం కావటం లేదు. ఇది తెలంగాణలో చిన్నచిన్న నాయకులే పెద్ద నాయకులు సైతం ఇదే విధంగా మారారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని పార్టీ పట్టించుకోవటం లేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిపోయారు. దీంతో పెద్దస్థాయిలో జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, మాజీ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు సైతం ఆయన వెంటే వెళ్లారు. అదే విధంగా బిజెపి పార్టీలో చేరిన వివేక్ కూడా ప్రస్తుతం కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా మల్కాజిగిరి ఎంఎల్ఎ మైనంపల్లి హన్మంతరావు తన కుమారుడికి టిక్కెట్ ఇవ్వలేదని బిఆర్ఎస్‌ను వీడాడు. దీంతో అక్కడ బిఆర్ఎస్‌కు పెద్దస్థాయిలో దెబ్బపడింది. ప్రముఖ నేత పిజెఆర్ కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి కూడా తనకు జూబ్లీహిల్స్ టిక్కెట్ రాలేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిపోయారు. కొత్తగూడెం నుంచి మాజీ ముఖ్యమంత్రి కుమారుడు జలగం వెంక్రటారావు కూడా తనకు టిక్కెట్ లభించలేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరారు. జలగం వెంకట్రావు కొత్తగూడెం నుంచి మొదటిసారిగా తెలంగాణ ఏర్పడిన తరువాత ఎంఎల్ఎ గెలిచారు. అందున ఖమ్మం ఉమ్మడి జిల్లాలో పది స్థానాల్లో 9 స్థానాలు బిఆర్ఎస్ ఓడిపోతే ఒక్క కొత్తగూడెం నుంచి జలగం వెంకట్రావు మాత్రమే గెలిచారు. ఆయన అప్పటి నుంచి బిఆర్ఎస్‌ను నమ్ముకున్న ప్రస్తుత ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి టిక్కెట్ లభించకపోవటంతో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇక మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా తాను ఆశించిన చోట్ల టిక్కెటు రాలేదని బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి జంప్ అయ్యారు. దీంతో చాలా చోట్ల ఈ జంపింగ్ జంపాంగ్‌లతో ఆయా పార్టీలకు తీవ్ర నష్టం జరిగేటట్టు కనిపిస్తోంది. అయితే వీరు పార్టీలు మారటం వల్ల పార్టీలోని కార్యకర్తలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పార్టీలు మారిన వారితో తీవ్ర నష్టం చిన్నచితక కొందరులు నేతలు పార్టీలు మారితే ఆయా పార్టీలకు ప్రభావం ఏ మాత్రం ఉండకపోవచ్చు కానీ బడా నేతలు సైతం పార్టీలు మారుతుండటంతో ఆయా పార్టీల గెలుపుపై తీవ్ర ప్రభావం పడటట్టు కనిపిస్తుంది. దీంతో ఆయా పార్టీ అధిష్టానానికి ఇది పెద్ద తలనొప్పిగా మారింది. ఎందుకంటే ఐదేళ్లకొకసారి జరిగే ఎన్నికల్లో గెలువాలంటే ఆయా స్థానాల్లో ఓటుబ్యాంకు పడిపోయిన అవకాశం ఉంది. వారు పార్టీ మారకుండా ఉండేందుకు బుజ్జగింపులు సైతం చేపట్టినా ఫలితం లేకపోతుంది. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు వల్ల బిఆర్ఎస్‌కు ఓటు బ్యాంకు దెబ్బపడే అవకాశం ఉంది. అందున ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్‌కు, వాపపక్షాలకు ఓటు బ్యాంకు ఎక్కువ దీంతో ఇప్పుడు మొన్నటి వరకు బిఆర్ఎస్‌లో ఉన్న పొంగులేటి, తుమ్మల నాగేశ్వరరావు రూపంలో ఓటు బ్యాంకు దెబ్బపడే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా నల్లగొండ జిల్లాలో బిజెపి నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన రాజగోపాల్‌రెడ్డి వల్ల కూడా బిజెపికి ఓటు బ్యాంకు తీవ్రస్థాయిలో దెబ్బపడే అవకాశం కనిపిస్తోంది. అదే విధంగా బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ ఎంపి వివేక్ కూడా బిజెపి వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో అక్కడ బిజెపికి భారీగా బిజెపికి ఓటు బ్యాంకుపడిపోయింది. హైదరాబాద్‌లో ఈ విధంగా చాలా చోట్ల ఉండగా జూబ్లీహిల్స్‌లో కూడా పిజెఆర్ కుమారుడు విష్ణువర్ధన్‌రెడ్డి, మల్కాజిగిరి ఎంఎల్ఎ మైనంపల్లి హన్మంతరావు వల్ల కూడా బిఆర్ఎస్‌కు భారీస్థాయిలో ఓటుబ్యాంకు పడిపోయే అవకాశం ఉంది. అంతేకాకుండా కొందరు ముఖ్యనేతలు పార్టీలు మారన స్థానాల్లో బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్‌లకు అక్కడ గెలవడం కూడా కష్టంగా మారింది. మరీ వీరు పార్టీలు మారటం వల్ల ఆ పార్టీలకు ఎంత మేర నష్టం వాటిల్లుతుందో చూడాలంటే డిసెంబర్ 3వ తేదీన వరకు వేచిచూడాల్సిందే.

# మైనంపల్లి స్వార్థంకోసం పార్టీమారాడు

కేసీఆర్ టికెట్లు ఇస్తే మంచోడు, లేకుంటే చెడ్డోడా?

మెదక్, మల్కాజగిరి రెండు చోట్ల ఓడటం ఖాయం

75 నుండి 80 సీట్లతో బిఆర్ఎస్ గెలుపు తథ్యం

మల్కాజ్ గిరి ప్రజాఆశీర్వాద సభలో హరీశ్ రావు



**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** కేసీఆర్ టికెట్లు ఇస్తే మంచోడు, లేకుంటే చెడ్డోడా అంటూ మైనంపల్లి పై మంత్రి హరీష్ రావ్ మండిపడ్డారు. మల్కాజ్ గిరి ప్రజా ఆశీర్వాద సభలో మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. ఇక్కడ ఎన్నికలు మంచి మనసున్న మనిషి మాటలు, ముఠాల మనిషి మధ్య పోటీ అన్నారు. మైనంపల్లి స్వార్థం కోసం పార్టీ మారాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మెదక్, మల్కాజగిరి రెండు చోట్ల ఓడటం ఖాయమన్నారు. కేసీఆర్ టికెట్లు ఇస్తే మంచోడు, లేకుంటే చెడ్డోడా? అని ప్రశ్నించారు. 28 రోజులు కష్టపడి రాజశేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. దత్తత తీసుకొని అభివృద్ధికి బాధ్యత తీసుకుంటా అని మంత్రి అన్నారు. ఏ సర్వే చూసినా 75 నుండి 80 సీట్లతో బిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. కర్ణాటకలో కుర్చీల కొట్లాట జరుగుతున్నది. ఒకర్ని దించాలే, మరొకరిని ఎక్కించాలన్నారు. కేసీఆర్ రాకుంటే రియల్ ఎస్టేట్ ధమాల్ అవుతుందని తెలిపారు. భూమికి బరువైన పంట పండుతున్నది. రైతు బంధు, రైతు బీమా తో వ్యవసాయం పండగ అయ్యిందని తెలిపారు పల్లె పల్లేన పల్లర్లు మొలిచే తెలంగాణలో అని నాడు పాటలు ఉండేవన్నారు. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖాన అని ఉండే అన్నారు. నేడు ఆ పాటలు తిరగ రాయాల్సిన అవసరం వచ్చిందన్నారు. ఇవన్నీ ఎలా సాధ్యం అయ్యింది. మంత్రం వేస్తే అయ్యిందా, మాయ చేస్తే అయ్యిందా? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వాలు రైతుల వద్ద డబ్బులు తీసుకున్నవి. మా ప్రభుత్వం రైతులకు డబ్బులు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ రిజెక్టెడ్ నాయకులు. పోటీ చేసేందుకు నాయకులు లేరన్నారు. పోటీ చేసేందుకు నియోజకవర్గాల్లో అభ్యర్థులు లేరని తెలిపారు.

# ఎన్నికల్లో పోటీ అనేది అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది

మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి

మల్లికార్జున ఖర్గేతో మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి భేటీ




**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి భేటీ అయ్యారు. అనంతరం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ.. మల్లికార్జున ఖర్గే ఆశీస్సులు తీసుకున్నానని తెలిపారు. రాహుల్ గాంధీ కాంగ్రెస్ లోకి రావాల్సిందిగా కోరారని ఆయన వెల్లడించారు. కాంగ్రెస్ లో చేరడం ద్వారా, కేసీఆర్ రాక్షస పాలన నుంచి విముక్తి కల్పించేందుకు కృషి చేస్తానని, నాలుగేళ్లుగా కేసీఆర్ రాక్షస పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశానన్నారు. కేసీఆర్ ను ఓడించేందుకే పార్టీ మారానని, కేసీఆర్ ను ఓడించాలని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. బీజేపీ పరిస్థితి నాలుగేళ్ళ క్రితం ఎలా ఉందో, నేను బిజెపి లో చేరాక ఎలా ఉందో ప్రజలకు తెలుసని ఆయన వ్యాఖ్యానించారు. ఉద్యమ సమయంలో తెలంగాణ సాధన కోసం ముందడుగు వేశామని వివేక్ వెంకటస్వామి అన్నారు. అందరి సమిష్టి కృషితో వచ్చిన తెలంగాణ ను "బంగారు తెలంగాణ" అంటూ కేసీఆర్ అన్ని వ్యవస్థలను నాశనం చేశారని వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. కుటుంబ పాలన, అవినీతి పాలనతో రాష్ట్రాన్ని కేసీఆర్ దోచుకున్నారని, కాళేశ్వరం బ్యాక్ వాటర్ తో ప్రజలు ఇబ్బందులుపడ్డారని వివేక్ వెంకటస్వామి మండిపడ్డారు. కమిషన్లకోసమే రిడిజైన్ చేశారని, ఎన్నికల్లో పోటీ అనేది అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు.

# వాననీటి సద్వినియోగంతోనే నీటి సమస్యకు చెక్


- అధిక వర్షపాతం ఉన్న ప్రాంతం నుంచి నీటి తరలింపు
- ఇరిగేషన్ సమస్యలకు ఆమోదయోగ్య పరిష్కారం రావాలి
- దిగువ రాష్ట్రంగా ఉన్నప్పటికీ ఎపికి నీటి సమస్యలు
- వ్యవసాయ రంగానికి రాష్ట్రంలో తీవ్ర నిటి కొరత
- ఐసిఐడి అంతర్జాతీయ సదస్సులో సిఎం జగన్ వెల్లడి
- జలవనరు పరిరక్షణకు కేంద్రం ప్రత్యేక చర్యలు
- కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ వెల్లడి



**విశాఖపట్టణం, నవంబర్ 2 (సమ సమాజం):** సీజన్‌లో పడే ప్రతి వాన చుక్కనూ ఒడిసిపట్టి సద్వినియోగం చేసుకున్నప్పుడే కరవును ఎదుర్కోగలమని ఏపీ సీఎం జగన్ అన్నారు. అధిక వర్షపాతమున్న ప్రాంతాల నుంచి కరవు కోరల్లో చిక్కిన భూములకు నీటిని మళ్లించే ప్రణాళిక అవసరమని చెప్పారు. విశాఖలో కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఇరిగేషన్ అండ్ డ్రైనేజ్(ఐసీఐడీ)పై అంతర్జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ హాజరయ్యారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో 90 దేశాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. నీటి సమస్యలకు ఆమోదయోగ్యమైన పరిష్కారాలు సూచించాలని కోరారు. రాష్ట్రం జలవనరులపరంగా మిగిలిన రాష్ట్రాల మాదిరిగానే సమస్యలు ఎదుర్కొంటోందని అన్నారు. వ్యవసాయానికి నీటికొరత ప్రధాన సమస్యగా ఉందని చెప్పారు. దీనికి మైక్రో ఇరిగేషన్ ఒక సమాధానంగా ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు. వర్షాలు కురిసే సమయం బాగా తగ్గిపోయిందని.. ప్రతి నీటి బొట్టునూ కాపాడుకోవాలన్నారు. కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, జల వనరుల నిపుణుడు ఎన్.డి.గులాటీ మాట్లాడుతూ.. ఉత్తమ వ్యవసాయ పద్ధతులు, జలవనరులను సమర్థంగా వినియోగించుకోవడం అవసరమన్నారు. భారత్‌లో ప్రస్తుతం 250 బిలియన్ క్యూబిక్ మీటర్ల నీటి నిల్వ సామర్థ్యం ఉందని చెప్పారు. నీటి పునర్వినియోగానికి మంచి పరిష్కారాలను ఈ సదస్సు సూచించాలని కేంద్ర మంత్రి కోరారు. రాష్ట్రంలో సాగునీటిరంగం, వ్యవసాయం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సీఎం జగన్ తెలిపారు. సుమారు 90 దేశాల నుంచి 500 మంది ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ నెల 8 వరకూ ప్లీనరీ జరగనుంది. తొలుత ముఖ్య అతిథులను సత్కరించిన అనంతరం వారికి నిర్వాహకులు జ్ఞాపికలు బహూకరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర మంత్రులు అంబటి రాంబాబు, విడదల రజనీ, గుడివాడ అమర్నాథ్ పాల్గొన్నారు. విశాఖలో నీటి పారుదల రంగంపై సదస్సు జరగడం శుభ పరిణామమని సీఎం జగన్ తెలిపారు. ఏపీలో విస్తారమైన తీర ప్రాంతం ఉందని, దాన్ని సక్రమంగా వినియోగించుకుంటున్నామని పేర్కొన్నారు. సాగునీరు, వ్యవసాయం రంగంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతీ నీటిబొట్టును ఒడిసి పట్టడమే లక్ష్యమని అన్నారు. రాయలసీమ, దక్షిణ కోస్తాలోని కొన్ని ప్రాంతాల్లో తరచూ కరువు వస్తోందని చెప్పారు. వర్షాలు తక్కువున్న సమయంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సదస్సులో పాల్గొన్న దేశ, విదేశీ ప్రతినిధులకు జగన్ కృతజ్ఞతలు తెలిపారు. దిగువ నదీ తీర రాష్ట్రంగా నీటి నిర్వహణ కోసం ఏపీ అనేక ఇబ్బందులు ఎదుర్కుంటోందన్నారు సీఎం జగన్. వంశధార, నాగావళి, కృష్ణ, గోదావరి నదులు ఉన్న అతివృష్టి, అనావృష్టి వల్ల నీటి నిర్వహణ పెను సవాల్ గా మారిందని వివరించారు. నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని, నీటిని ఒక బేసిన్ నుంచి ఇంకో బేసిన్ కు తరలించే వ్యవస్థ ఏర్పాటు కావాలని అన్నారు. అప్పుడే అన్ని వేళలా, అన్ని ప్రాంతాలకూ నీటి లభ్యత ఉంటుందని అభిప్రాయపడ్డారు. దేశంలో రైతులకు మేలు చేసేలా చర్యలు చేపడుతున్నట్లు కేంద్ర మంత్రి షెకావత్ అన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో జల సంరక్షణ చర్యలు చేపట్టామని, భూగర్భ జలాల సంరక్షణకు సరైన ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులను పెద్ద ఎత్తున ఎగుమతి చేస్తున్నట్లు వివరించారు. ప్రపంచ దేశాలకు భారత్ అతి పెద్ద ఎగుమతిదారుగా వృద్ధి చెందుతోందన్నారు. వాటర్ రీ సైక్లింగ్ విధానంతో మురికి నీటిని శుద్ధి చేస్తున్నామని, తాగు, సాగునీటికి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. 2019లో మోదీ ఆధ్వర్యంలో జలశక్తి అభియాన్ ప్రారంభించామని, దీని ద్వారా మెరుగైన ఫలితాలు వస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు, నదుల అనుసంధాన ప్రక్రియ సైతం వేగంగా జరుగుతోందని షెకావత్ తెలిపారు. యూపీ, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని నదులను అనుసంధానం చేస్తున్నామని చెప్పారు. డ్యామ్ సేఫ్టీ యాక్ట్ ల ద్వారా డ్యామ్ ల పరిరక్షణ జరుగుతోందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ప్రపంచ బ్యాంకు సహకారంతో డ్యామ్స్ పరిరక్షిస్తున్నట్లు వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యంలో జరుగుతున్న 25 వ అంతర్జాతీయ కాంగ్రెస్, ఐసీఐడీ ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ 74వ అంతర్జాతీయ సమావేశాల ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం విశాఖకు చేరుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, ఐసీఐడీ ప్రతినిధులతో కలిసి అంతర్జాతీయ సమావేశాలను ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. వేదికగా వారం రోజుల పాటు ఈ అంతర్జాతీయ సమావేశాలు కొనసాగనున్నాయి. ఐసీఐడీ ప్రెసిడెంట్ డాక్టర్ రగబ్ రగబ్, ఐసీఐడీ వైస్ ప్రెసిడెంట్ కుష్విందర్ వోహ్రా, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శశి భూషణ్ కుమార్, రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ ధనుంజరు రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ హరి కిరణ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, తదితరులు భాగస్వామ్యమయ్యారు. సుమారు 90 దేశాల నుంచి ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులకు నిర్వాహకులు సత్కారం చేసి జ్ఞాపికలను బహూకరించారు.


# నేడు బీఆర్ఎస్‌లో చేరనున్న కాసాని జ్ఞానేశ్వర్

సీఎం కేసీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకోనున్న కాసాని



**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవికి ఇటీవల రాజీనామా చేసిన కాసాని జ్ఞానేశ్వర్.. శుక్రవారం రోజున బీఆర్ఎస్‌లో చేరనున్నారు. ఆ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఆయన గులాబీ కండువా కప్పుకోనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఈసారి టీడీపీ పోటీ చేయడం లేదన్న కారణంతో అసంతృప్తి చెందిన కాసాని జ్ఞానేశ్వర్ రెండు రోజుల క్రితం పార్టీకి రాజీనామా చేసి.. రేపు గులాబీ తీర్థం పుచ్చుకోనున్నారు. రెండు రోజుల క్రితం తెలంగాణ టీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్.. తెలంగాణ ఎన్నికల్లో పోటీకి అధిష్ఠానం నిరాకరించడంతో తన పదవికి రాజీనామా చేశారు. ఎన్టీఆర్ భవన్?లో పార్టీ నేతలతో సమావేశమై.. ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో పార్టీ అధిష్ఠానం ఎన్నికల్లో పోటీ చేయడం లేదని చెప్పగా.. అందుకు శ్రేణులు పోటీ చేయాల్సిందేనంటూ పట్టుబట్టారు. ఈ క్రమంలో భావోద్వేగానికి గురైన కాసాని.. వెంటనే పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.అంతకు ముందు ఈ నెల 28న రాజమండ్రి సెంట్రల్ జైలులో టీడీపీ అధినేత చంద్రబాబుతో ములాఖత్?లో కాసాని పాల్గొన్నారు. ఈసారి ఎన్నికల్లో తెలంగాణలో టీడీపీ పోటీ చేయడం లేదని అధినేత చంద్రబాబునే చెప్పారని.. ఎందుకు అలా అన్నారో తనకు అర్థం కాలేదని తెలిపారు. అదే విషయాన్ని కార్యకర్తలకు వచ్చి చెప్పగా.. అధిష్ఠానం నిర్ణయం పట్ల పార్టీ నేతలు తీవ్ర అసహనం వ్యక్తం చేయడంతో ఆయన భావోద్వేగా నికి గురయ్యారు. కాసాని జ్ఞానేశ్వర్‌పై కేసు నమోదు మరోవైపు కాసాని జ్ఞానేశ్వర్‌పై బంజారాహిల్స్ పోలీస్? స్టేషన్?లో కేసు నమోదు అయింది. బంజారాహిల్స్?లోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో కాసాని తనను అడ్డుకొని దాడి చేశారని గుడి మల్కాపూర్?కు చెందిన గోషామహల్ టీడీపీ సమన్వయకర్త డాక్టర్ ఏ.ఎస్.రావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గత నెల పార్టీ కార్యాలయం నుంచి పార్టీ సమావేశానికి హాజరు కావాలంటూ తనకు ఫోన్ కాల్ రావడంతో.. అక్కడకు వెళ్లానని బాధితుడు చెప్పారు. అప్పుడు అక్కడే ఉన్న కాసాని జ్ఞానేశ్వర్, సభ్యులు ప్రకాశ్ ముదిరాజ్, రవీంద్రాచారి, భిక్షపతి ముదిరాజ్, ఐలయ్య యాదవ్, బంటు వెంకటేశం, ప్రశాంత్ యాదవ్ తదితరులు తనపై దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ దాడిలో తన కుడి కంటిపై గాయమైందని ఫిర్యాదులో వివరించారు. మగత నెల 29న పార్టీ కార్యాలయానికి వచ్చి డాక్టర్ ఏ.ఎస్. రావు అమర్యాదగా ప్రవర్తిస్తూ.. హాల్?చల్? చేశారంటూ గోషామహల్ ఇన్?ఛార్జి ప్రశాంత్? యాదవ్ ఆయనపై బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయనను గతంలోనే పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. వీరిరువురి పరస్పర ఫిర్యాదులపై పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు చేస్తున్నారు.

# వెలుగులోకి వస్తున్న వలంటీర్ల బాగోతాలు



**అంబేద్కర్ కోనసీమ, నవంబర్ 2 (సమ సమాజం):**గ్రామ వలంటీర్ల బాగోతాలు ఇంకా వెలుగు చూస్తూనే ఉన్నాయి. తాజాగా కొత్తపేట మండలం పలివెల గ్రామ వలంటీర్ సుబ్రహ్మణ్యం ఓ మహిళా వలంటీర్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. వలంటీర్ సుబ్రహ్మణ్యంపై కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మహిళ వలంటీర్‌ను తన కోరిక తీర్చాలంటూ వలంటీర్ సుబ్రహ్మణ్యం గత కొంతకాలంగా లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

## ఓబీసీ నేత మోడీని ప్రధాన మంత్రిని చేసిన ఘనత బీజేపీదే

### బీజేపీ శాసనసభ్యుడు రాజాసింగ్



**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** ఓబీసీ నేత నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేసిన ఘనత బీజేపీదే అని బీజేపీ శాసనసభ్యులు రాజాసింగ్ అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్.. బీసీ ద్రోహుల పార్టీలు అని కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి కాకుండా ఆ పార్టీలు కుట్రలు చేస్తున్నాయన్నారు. బీసీలను సీఎం చేస్తామని బీజేపీ చెబుతుంటే కులం కంటే గుణం ముఖ్యమని ఒకరు, కుల గణన పేరుతో మరొకరు మాట్లాడుతూ బీసీ సీఎం నినాదాన్ని నీరుగార్చే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. బీసీలను అడుగడుగునా అవమానిస్తున్నారని తెలిపారు. 50 శాతానికిపైగా జనాభా ఉన్న ఓబీసీలంతా తమ దమ్ము చూపే సమయం వచ్చింది. తెలంగాణలోని బీసీలంతా ఆ రెండు పార్టీలకు గుణపాఠం చెప్పాలి. బీసీలంతా ఏకమై ఎన్నికల్లో ఆ పార్టీలను ఓడించి తెలంగాణ పొలిమేరల దాకా తరిమి తరమి కొట్టాలని కోరుతున్నానని తెలిపారు. బీసీలపట్ల రాహుల్ గాంధీకి నిజంగా చిత్తశుద్ధి ఉంటే బీసీని ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించే దమ్ముందా? అని ప్రశ్నించారు. బీసీల పట్ల ప్రేమ ఒలకబోస్తున్న కేసీఆర్, కేటీఆర్ లకు బీసీని సీఎం చేస్తామని ప్రకటించగలరా? అని సవాల్ విసిరారు. కనీసం కల్వకుంట్ల కుటుంబ సభ్యులెవరూ సీఎం పదవి చేపట్టబోరని, ఎస్సీ, ఎస్టీ, బీసీల్లోని అర్హులైన నాయకుడికి సీఎం పదవి ఇస్తామని చెప్పే సత్తా ఉందా? అని రాజాసింగ్ సవాల్ విసిరారు. బీసీలపట్ల నిజమైన ప్రేమ, చిత్తశుద్ధి ఉన్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అన్నారు. సామాన్య కుటుంబం నుండి వచ్చిన ఓబీసీ నేత నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేసిన ఘనత బీజేపీదే అన్నారు.. 27 మంది ఓబీసీలకు కేంద్ర మంత్రివర్గంలో స్థానం కల్పించిన రికార్డు బీజేపీదే. దళిత, గిరిజన, మైనారిటీ నేతలను రాష్ట్రపతి చేసిన చరిత్ర బీజేపీదే అన్నారు. బీజేపీని విమర్శించే నైతిక అర్హత కాంగ్రెస్ కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కేసీఆర్ ప్రభుత్వ అవినీతి, నియంత, కుటుంబ పాలనను ఎప్పటికప్పుడు ఎండగడుతూ బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయంగా ఆవిర్భవించిన పార్టీ బీజేపీ అన్నారు. తెలంగాణలో అధికారంలోకి రావడం తథ్యమని తెలిపారు. బీసీ నాయకుడిని ముఖ్యమంత్రిని చేయడం ఖాయమన్నారు. తెలంగాణ ప్రజలంతా వాస్తవాలు ఆలోచించి ఎన్నికల్లో తగిన తీర్పు ఇవ్వాలని విజప్తి చేస్తున్నానని తెలిపారు.

# ఆస్పత్రిలో చేరిన చంద్రబాబు



### పలు వైద్య పరీక్షలు చేసిన వైద్యులు

### బాబు వెంటవున్న కుటుంబ సభ్యులు

**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** అనారోగ్య కారణాలతో బెయిల్‌పై విడుదలైన టీడీపీ అధినేత నారా చంద్రబాబు హైదరాబాద్‌లోని ప్రముఖ ఏఐజీ ఆస్పత్రిలో చేరారు. గురువారం ఉదయం బాబుకు పలు వైద్య పరీక్షలు పూర్తయ్యాయి. రిపోర్టులను నిశితంగా పరిశీలించిన అనంతరం వైద్యుల సూచన మేరకు సాయంత్రం ఆయన ఆస్పత్రిలో చేరారు. రాత్రికి కూడా ఆస్పత్రిలోనే బాబు ఉంటారని టీడీపీ వర్గాలు చెప్పాయి. ప్రస్తుతం ఆయన వెంట కుటుంబ సభ్యులు నారా భువనేశ్వరి, నారా లోకేష్, బ్రాహ్మణి ఉన్నట్లు తెలుస్తోంది. వీరితో పాటు టీడీపీ కీలక నేతలు కూడా ఉన్నారని సమాచారం. మరోవైపు చంద్రబాబు త్వరగా అనారోగ్య సమస్యల నుంచి కోలుకోవాలని టీడీపీ కార్యకర్తలు పూజలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. స్కిల్ అక్రమ కేసులో అరెస్టయిన బాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నప్పుడు పలు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు తేలింది. ముఖ్యంగా.. డీహైడ్రేషన్, చర్మ సంబంధిత వ్యాధులు, బరువు తగ్గినట్లు రోజువారి హెల్త్ బులెటిన్లతో స్పష్టమైంది. పలు జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఆస్పత్రికి వెళ్లడం తప్పనిసరి కావడంతో హైకోర్టును ఆశ్రయించి.. మధ్యంతర బెయిల్‌పైన చంద్రబాబు బయటికొచ్చి ఆస్పత్రికి వెళ్లారు. బాబు అనారోగ్య సమస్యలపై తెలుగు రాష్ట్రాల్లో చర్చ జరుగుతుంది. చంద్రబాబు అనారోగ్యంపై వైసీపీ పైత్యం ప్రదర్శిస్తూ తీవ్ర వ్యాఖ్యలు కూడా చేసింది. ఒకానొక సందర్భంలో చంద్రబాబుకు దీర్ఘకాలిక సమస్యలు ఉన్నాయని కూడా వైసీపీ విమర్శలు చేసిన సందర్భాలు ఉన్నాయి. కాగా.. శుక్రవారం మధ్యాహ్నం లేదా శనివారం ఉదయం ఎల్వీ ప్రసాద్ ఆస్పత్రికి చంద్రబాబు వెళ్తారని తెలియవచ్చింది. బాబుకు కంటి సమస్య ఉందని ప్రభుత్వ వైద్యులు సిఫార్సు చేసిన సంగతి తెలిసిందే. ఆయన కుడి కంటికి క్యాటరాక్ట్ శస్త్రచికిత్స చేయాలని ప్రభుత్వ ఆసుపత్రి కంటి డాక్టర్ నిర్ధారించారు. దీంతోపాటు రిపోర్టు ఇవ్వగా.. బాబు కుడి కంటిలో ఇమ్మెచ్యూర్ క్యాటరాక్ట్ ఉందని, దానికి శస్త్రచికిత్స చేయాలని సూచించారు. మరోవైపు.. చంద్రబాబుకు దృష్టి సమస్యను సరిదిద్దేందుకు కుడి కంటికి క్యాటరాక్ట్ శస్త్రచికిత్స చేయాలని హైదరాబాద్‌లోని ఎల్వీ ప్రసాద్ కంటి ఆస్పత్రి డాక్టర్లు కూడా ఇటీవల నివేదిక ఇచ్చిన సంగతి తెలిసిందే. ఈ రిపోర్టులోనూ ఇదే విషయాన్ని వైద్యులు స్పష్టం చేశారు. 52 రోజులపాటు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబు మంగళవారం నాడు రిలీజ్ అయ్యారు.

# సమన్లను ఈడీ వెనక్కు తీసుకోవాలి

### ఈడీకి లేఖ రాసిన ఢిల్లీ సీఎం కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, నవంబర్ 2 (సమ సమాజం):** ఢిల్లీ మద్యం కుంభకోణం విషయంలో ఈడీ గతంలో అరవింద్ కేజ్రీవాల్‌కు సమన్లను జారీ చేసింది. విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఆయన నవంబర్ 2న ఈడీ ముందర హాజరుకావల్సి ఉండగా వాటిని తిరిగి వెనక్కు తీసుకోవాలని ఆప్ అధినేత ఈడీకి లేఖ రాశారు. కేవలం రాజకీయ కక్ష్య సాధింపు చర్యగా అభివర్ణించారు ఆయన. అయితే ఇప్పుడు ఇది చర్చనీయాంశమైంది. దీని ప్రభావంతో ఢిల్లీలో పలు ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు పోలీసులు. దీంతో ప్రజలకు కొంత ట్రాఫిక్ సమస్యలు తలెత్తాయి. రాజకీయంగా ఎదుర్కొనే ధైర్యం లేక ఇలా కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మద్యం కుంభకోణంలో తనకు సమన్లు జారీ చేయడాన్ని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ వ్యతిరేకించారు. నవంబర్ 2న విచారణకు రావడంలేదని ఈడీ అధికారులకు లేఖ రాశారు. ఇదిలా ఉంటే ఈడీ కార్యాలయం ముందు ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు, కార్యకర్తలు భారీ ఎత్తున నిరసన తెలిపారు. ఈ క్రమంలో పోలీసు అధికారులు ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు చేశారు. తుగ్లక్ సమీపంలోని ఈడీ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆప్ కార్యకర్తలను నిలువరింపజేసేందుకు బారికేట్లను ఏర్పాటు చేసింది. పోలీసులతో పాటూ పారా మిలిటరీ బలగాలను మోహరించారు. డీడీయూ మార్గ్ సహా ఇండియా గేట్, బీజేపీ ప్రధాన కార్యాలయం, ఐటీఓ, వికాస్ మార్గ్ వంటి పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. దీంతో కొంత మేర ట్రాఫిక్ జామ్ ఏర్పాడింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మహాత్మా గాంధీకి నివాళులు అర్పించేందుకు రాజ్ ఘాట్ వెళ్లనున్నట్లు సమాచారం. దీంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో భద్రతను పెంచారు. ఈడీ జారీ చేసిన సమన్లపై స్పందిస్తూ ఇవి రాజకీయ కుట్ర పూరితమైనవని, బీజేపీ పెద్దల సూచన మేరకే వాటిని జారీ చేసినట్లు తెలిపారు. త్వరలో జరిగే అసెంబ్లీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా చేసేందుకు ఈ సమన్లను అడ్డం పెట్టుకొని రాజకీయ నాటకం ఆడుతున్నారన్నారు. మధ్యప్రదేశ్ ఎన్నికల నేపథ్యంలో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ సింగ్ మాన్ తో పాటూ కేజ్రీవాల్ కూడా పాల్గొనే అవకాశం ఉంది. అందుకే కొత్త తేదీన సమన్లు జారీ చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది ఈడీ. నవంబర్ 2న కేజ్రీవాల్ ను అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు చర్చ జరుగుతోంది. అదే నిజమైతే.. ఢిల్లీ అసెంబ్లీతో పాటూ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీని ఓడించింది ఆమ్ ఆద్మీ పార్టీ. వచ్చే ఎన్నికల్లో కూడా కేజ్రీవాల్ ఎక్కడ తనను ఓడిస్తారో అన్న భయంతోనే ఇలాంటి తప్పుడు కేసులు పెడుతుందని ఢిల్లీ మంత్రి అతీషీ విమర్శించారు.

## మీ పాలనలో వాటర్ ట్యాంకర్‌లు తిరిగిగాయి

### మా పాలనలో ఇంట్లో టాప్‌లు తిప్పుతున్నారు!

### ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్



**ఖమ్మం, నవంబర్ 2 (సమ సమాజం):** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీలన్నీ ముందుకెళ్తున్నాయి. ఎన్నికల పోలింగ్‌కు ఇంకా 30 రోజులు మాత్రమే సమయం ఉండటంతో..ప్రధాన పార్టీలన్నీ ప్రచారంలో దూసుకుపోతున్నాయి. ఈ క్రమంలోనే ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ జోరుగా ప్రచారం చేస్తున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరరావుపై సెటైర్స్ పేల్చారు. కాంగ్రెస్ పాలనలో వాటర్ ట్యాంకర్‌లు తిరిగితే.. తమ పాలనలో ఇంట్లో మహిళలు టాప్‌లు తిప్పుతున్నారన్నారు. ఖమ్మం అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని మంత్రి అజయ్‌కు తుమ్మల సవాల్ విసిరిన నేపథ్యంలో ఆయన స్పందించారు. పువ్వాడ అజయ్ కుమార్ మాట్లాడుతూ%''% '76 ఏళ్ల పాలనలో ఖమ్మం నియోజకవర్గానికి మంత్రి పదవి రాలేదు. ఇదికాదు ఒక్క కళాశాల అయినా తెచ్చారా. ఇపుడు పోటీ చేసే అభ్యర్థి ఎందుకు అభివృద్ధి చేయలేదు. నేను ఇక్కడి భూమిపుత్రుడను. ఖమ్మం అభివృద్ధికి సాయపడుతున్నా. మీ పాలనలో వాటర్ ట్యాంకర్‌లు తిరిగాయి.. మా పాలనలో ఇంట్లో మా అక్కలు టాప్‌లు తిప్పుతున్నారు. ఖమ్మంను నలువైపులా అభివృద్ధి చేసాం. కొత్తగా ఏర్పడ్డ రఘునాథపాలెంను 253 కోట్లతో అభివృద్ధి చేశాం. ఖమ్మం రూపురేఖలు పూర్తిగా మార్చాం' అని అన్నారు. 'ఖమ్మంలో 2014లో 70 అపార్ట్మెంట్స్ ఉండేవి. ఇపుడు 800 అపార్ట్మెంట్స్ ఉన్నాయి. నీ శిలాఫలకాలకు నేను ఫలితాలు చెప్పించా. ప్రజలకు కావాల్సింది శిలాఫలకాలు కాదు..పూర్తి అయిన పనులు కావాలి. నువు పాలేరుకు ఎమ్మెల్యేగా ఉన్నపుడు రాష్ట్రానికి మంత్రివి కదా.. అపుడేందుకు బ్రిడ్జిలు కట్టలేదు. తీగల వంతెన కట్టాలని పాలేరు ప్రజలు అడిగితే అవసరమా? అన్నావు. తీగల వంతెన కడితే ఖమ్మం ఎమ్మెల్యేకు క్రెడిట్ వస్తుందని అభివృద్ధి చేయలేదు. మీ పిచ్చి రాజకీయాలకు, సోషల్ మీడియా మాటలకు ప్రజలు మొగ్గరు' అని పువ్వాడ అజయ్ కుమార్ ఫైర్ అయ్యారు.

# ఎన్ని ఛాన్సులు ఇచ్చినా మీ బుద్ది మారదు

దోచుకోవడమే కాంగ్రెస్ అసలు నైజం● ఒక్క ఛాన్స్ పేరుతో మరోమారు దోపిడీకి ఎత్తుగడ● పంటికి అంటకుండా మింగుదామన్న ఆలోచన● ప్రజల కోసం పుట్టిన పార్టీ బిఆర్ఎస్ మాత్రమే● కాంగ్రెస్‌ను నమ్ముకుంటే ఖేల్ ఖతం● ధర్మపురి సభలో సిఎం కెసిఆర్ విమర్శలు● ఇక్కడ గోదావరి ఉందన్న సోయి కూడా వారికి తెలియదు● కొప్పులను మరోమారు గెలిపించాలని ప్రజలకు వినతి



**ధర్మపురి, నవంబర్ 2 (సమ సమాజం):** ఒక్క ఛాన్స్.. ఒక్క ఛాన్స్.. ఇవ్వండి అంటున్న కాంగ్రెస్ పార్టీ..ఎన్ని ఛాన్సులు ఇచ్చినా ఒరగబెట్టిందేమీ లేదని కాంగ్రెస్ పార్టీపై సీఎం కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఒక్క ఛాన్స్ ఎందుకు..? పంటికి అంటకుండా మింగుదామనా.. అని కేసీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ధర్మపురి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ప్రసంగించారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం.. ఆ ఓటు నీతలరాతను మారుస్తది.. నీ భవిష్యత్‌ను నిర్ణయం చేస్తది అని కేసీఆర్ తెలిపారు. అందుకే ఆషామాషీగా ఓటు వేయొద్దు. గతంలో కాంగ్రెస్ పార్టీ 50 ఏండ్లు పరిపాలించింది. మళ్లా ఇవాళ వచ్చి ఒక్కసారి మాకు ఛాన్స్ ఇవ్వండని అంటున్నరు. ఎందుకు పంటికి అంటకుండా మింగుదామనా..దేనికి మీకు..ఒక్క సారి కాదు..11, 12 సార్లు ఛాన్స్ ఇచ్చారు. మీకు ఇవ్వలేదని కాదని అన్నారు. అంతకుముందు రైతుబంధు లేదు.. రాబందులే తప్ప రైతుబంధులు లేరు అని కేసీఆర్ తెలిపారు. రైతు బంధు అమలుతో రైతుల ముఖాలు తెల్లపడుతున్నాయి. అప్పులు కట్టుకుంటున్నారు. సొంత పెట్టుబడి పెట్టుకుంటున్నరు. వడ్డీలబాధ తప్పింది. ఆ రకంగా వ్యవసాయం నిలబడింది. పండించిన ధాన్యాన్ని కొంటున్నాం. పైసలు కూడా వెంటనే జమ చేస్తున్నాం. వెంటనే మీరు బ్యాంక్‌కు వెళ్లి తీసుకుంటు న్నారు. ధరణిని తీసేస్తామని రాహుల్ గాంధీ అంటున్నారు. ధరణి పోర్టల్ వచ్చిన తర్వాత భూములు సేఫ్‌గా ఉన్నాయి. మండల కేంద్రాల్లోనే రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయి. దళారీ లేదు, రూపాయి లంచం లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ వచ్చిన కొత్తలో చిమ్మచీకట్లు, మంచి, సాగునీళ్లు లేవు. వలస బతుకులు, ఎక్కడ చూసినా అంధకారమే. మూడు నాలుగు నెలలు మెదడును రంగరించి, అనేక కార్యక్రమాలు అమలు చేశాం. ఇప్పుడు కరెంట్, తాగు నీటికి ఇబ్బంది లేదు. సాగునీటి సమస్యను పరిష్కరించుకున్నాం. ప్రధాని రాష్ట్రంలో కూడా 24 గంటల కరెంట్ ఇస్తలేరు అని కేసీఆర్ తెలిపారు. ప్రధాని మోదీకి ఓ పిచ్చి పట్టుకుంది. అదే ప్రయివేటైజేషన్.. రైళ్లు, ఓడరేవులు, విమానాలు ప్రయివేటైజేషన్.. ఆఖరుకు కరెంట్ కూడా ప్రయివేటు. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టి బిల్లులు వసూళ్లు చేయాలని చెప్పిండు. చచ్చినా సరే పెట్టను ఏం చేసుకుంటావో చేసుకో అని చెప్పాను. మనకు రావాల్సిన ఏడాదికి 5 వేల కోట్లు కట్ చేశారు. 25 వేల కోట్లు నష్టపోతూ కూడా మీటర్లు పెట్టలేదు. భవిష్యత్‌లో కూడా మీటర్లు పెట్టం. ఈ తేడాను గమనించాలి అని కేసీఆర్ సూచించారు. కొప్పుల ఈశ్వర్ ఎమ్మెల్యే అయ్యాక ధర్మపురి ఎలా ఉంది.. అంతకుముందు ఎట్ల ఉండేనో తేడా గమనించాలని ప్రజలను కోరారు. టెయిల్ ఎండ్ కాలువలు ఉన్నాయి.. ఆ రోళ్లవాగు ప్రాజెక్టు అని సతాయించిండు. నా వెంటపడి ఆ పనులు చేయించాడు. ఇవాళ దాదాపు 1 లక్ష 30 వేల ఎకరాలు సాగు అవుతుంది. ఈ తేడాను మీరు గమనించాలని కేసీఆర్ సూచించారు. గతంలో ఎమ్మెల్యేలు అయ్యారు కానీ వారు ధర్మపురి అభివృద్ధి చేయలేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈశ్వర్ పీరియడ్‌లో అభివృద్ధి జరిగింది. వాగులపై చెక్ డ్యాంలు కట్టించారు. మిషన్ కాకతీయ కింద చెరువులను బాగు చేసుకున్నామని అన్నారు. కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తే హుజూరాబాద్ తరహాలో ఒకేసారి నియోజకవర్గం మొత్తానికి దళితబంధు పథకాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరావు ప్రకటించారు. జగిత్యాల జిల్లా ధర్మపురి ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'దళితబంధు తీసుకురావాలని ఎవరూ నన్ను అడుగలేదు. దళిత ఎమ్మెల్యేలు, ఎంపీలతో మాట్లాడి పెట్టాను. ఈ సభతో ఈశ్వర్ రిజల్ట్ డిక్లేర్ అయిపోయింది.. గెలిచిపోయిండని తెలిసిపోయింది. నేను మీ అందరికీ ఒక్కటే హామీ ఇస్తున్నా. కొప్పుల ఈశ్వర్ 70-80వేల ఓట్ల మెజారిటీతో గెలవాలి. ధర్మపురి నియోజకవర్గం మొత్తానికి హుజూరాబాద్‌లో మాదిరిగా ఒకేసారి దళితబంధు పథకాన్ని మంజూరు చేయిస్తా. ప్రతి ఇంటికి కూడా దళితబంధు పథకం వస్తుందని వెల్లడించారు. దళితబంధు ఎందుకు తీసుకువచ్చాం. తిన్నది అరగకనా? రైతుబంధుతో ఎట్లయితే రైతులను ఆదుకుంటున్నమో.. దళితబిడ్డలు, సమాజం దగా చేయబడ్డది. తరతరాల నుంచి దోపిడీకి గురైంది. అణచివేయిబడ్డది. ఆ సమాజం అలా ఉండడం మనందరికీ సిగ్గుచేటు. వాళ్లు కూడా సాటి మనుషులే. వారిని ఎట్టి పరిస్థితుల్లో పైకి తేవాలని.. సమాజం బాగుపడాలని స్వయంగా ఆలోచించి తీసుకువచ్చిన పథకమే దళితబంధు. భారతదేశంలో ఏ ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి కూడా దళితబంధు గురించి ఆలోచన చేయాలి. దళితులను ఓటుబ్యాంకు వాడుకున్నారు తప్ప.. ఎన్నడూ చేసిన పాపానపోలేదు. సమాజంలో ప్రతి వర్గానికి పైకి తీసుకురావాలని.. చేతనైంతగా, ఉన్నంతలో అమలు చేస్తున్నది. దఫాదఫాలుగా అయినా ధర్మంగా చేయాలని రాష్ట్రల ఖజానాను ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. సంపదను పెంచుతున్నాం. పేదలకు పంచుతున్నాం. సమాజం పైకి వస్తున్నదని అన్నారు. ఏదైనా రాష్ట్రం పైకి వచ్చిందా? లేదా అనడానికి ఓ గీటురాయి, కొలమానం ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా చూసే కొలమానం ఏంటంటే.. ఆ దేశమైతే ఆ దేశ తలసరి ఆదాయం ఎంత? చూస్తరు. దేశంలో ఏ రాష్ట్రం తలసరి ఆదాయం ఎంత అని చూస్తారు. నేను గర్వంగా చెబుతున్నా.. తెలంగాణ వచ్చిన రోజు మన స్థానం పదిహేనో పదహారో స్థానంలో ఉండే. గతంలో లక్షలోపు తలసారి ఆదాయం ఉండే.. ఈ రోజు 3.18లక్షల తలసరి ఆదాయంతో దేశంలోనే నెంబర్‌వన్‌గా ఉన్నాం. తాగునీటి సరఫరా, కరెంటు, విద్యుత్ తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉన్నది. పది సంవత్సరాల చిన్న వయసే ఉన్నా.. అనేక రంగాల్లో మంచి మార్పులు తెచ్చి రాష్ట్రాన్ని బాగు చేసి ముందుకుపోతున్నాం అని అన్నారు. కులం, మతం అని చూడకుండా యావన్‌మంది మంది ప్రజలు మనబిడ్డలే కాబట్టి చేసుకుంటూ పోతున్నాం. ధర్మపురి ఆలయ అభివృద్ధికి రూ.100కోట్లు మంజూరు చేసుకున్నాం. పనులు జరుగుతున్నయ్.. ఇంకా జరగాల్సి ఉంటే.. మరింత డబ్బు మంజూరు చేసుకొని అద్భుతమైన పుణ్యక్షేత్రంగా మార్చుకుందాం. మీ అందరిని కోరేది ఒకటే. కొప్పుల ఈశ్వర్ సౌమ్యుడు. కార్మికుడిగా పని చేసి పైకి వచ్చిన వ్యక్తి. ఎవరినీ ఒకమాట కూడా గట్టిగా మాట్లాడని వ్యక్తి. ఈశ్వర్‌లాంటి వ్యక్తి గెలిస్తే ధర్మపురి చాలా అద్భుతంగా ముందుకు వెళ్తుంది. కారు గుర్తుకు ఓటేసి బ్రహ్మాండమైన మెజారిటీతో ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ధర్మపురిలో గోదావరి ఉన్నది కూడా కాంగ్రెస్, బీజేపీ నాయకులు మరిచిపోయారని ముఖ్యమంత్రి కేసీఆర్ సెటైర్లు వేశారు. తెలంగాణ రాష్ట్రంలో గోదావరి పుష్కరాలను చాలా ఘనంగా నిర్వహించుకున్నామని కేసీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల కొంగు బంగారమైనటువంటి శ్రీ లక్ష్మీనరసింహ్మ స్వామి వారి కొలువైనటువంటి ప్రవిత్ర క్షేత్రమైన ధర్మపురి భూమికి నేను శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాను. ఇక్కడ శేషప్ప కవి భూషణ వికాస! శ్రీధర్మ పుర నివాస! దుష్ట సంహార! నరసింహ! దురితదూర! అని చెప్పి రాసినటువంటి పద్యాలు మనమంతా చిన్నప్పట్నుంచి చదువుకున్న వాళ్లమే. ఒక్క మాటలో చెప్పాలంటే బీఆర్ఎస్‌కు, బీజేపీకి, కాంగ్రెస్‌కు ఉండే తేడా.. నేను ఉద్యమం జరిగే సందర్భంలో ఈ క్షేత్రానికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని, గోదావరి పుష్కరాల గురించి డిమాండ్ చేసే దాకా ఇక్కడున్న ఏ నాయకుడికి కూడా సోయి లేకుండే. ధర్మపురిలో గోదావరి ఉన్నది కూడా మరిచిపోయారు. గోదావరి పుష్కరాలు అంటే రాజమండ్రి, కృష్ణా పుష్కరాలు అంటే చక్కగా విజయవాడ.. అక్కడకు పోవాలి. గుండు కొట్టించుకోవాలి. జేబులు ఖాళీ చేయాలి. మనం రావాలి. తర్వాత నేను డిమాండ్ చేసి ప్రతిజ్ఞ చేశాను. ఇక్కడే జరగాలని పట్టుబడితే ఆ ఏడాదే గొప్పగా జరిగాయి. తెలంగాణ వచ్చిన తర్వాత చాలా ఘనంగా గోదావరి పుష్కరాలు నిర్వహించుకున్నాం. అలాంటి నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ ప్రజల బాగు కోసం, ప్రజల హక్కు ల కోసం పుట్టిందే బీఆర్ఎస్ పార్టీ అని కేసీఆర్

## తెలంగాణ ఎన్నికలకు ఇతర రాష్ట్రాల ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు

### ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర ఎన్నికల సంఘం




**హైదరాబాద్,నవంబర్ 2 (సమ సమాజం):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ శుక్రవారం విడుదల కానుంది. అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభమవుతాయి. ఈ నేపథ్యంలో ఇతర రాష్ట్రాల ఐఏఎస్, ఐపీఎస్ అధికారలను ఎన్నికల పరిశీలకులుగా కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. సాధారణ పరిశీలకులుగా 67 మంది ఐఏఎస్ అధికారులు, 39 మంది ఐపీఎస్ అధికారులను పోలీస్ పరిశీలకులుగా నియమించింది. వీరంతా ఈ నెల 10 నుంచి రంగంలోకి దిగనున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రేపు విడుదల కానుంది. శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఈ నెల 5న ఆదివారం సెలవు కావడంతో నామినేషన్లు స్వీకరించరు. ఈ నెల 10న నామినేషన్ల గడువు ముగియనుంది. 13వ తేదీన అభ్యర్థుల నామినేషన్లను పరిశీలిస్తారు. 15వ తేదీ వరకు నామినేషన్ ఉపసంహరణకు గడువు ఇచ్చారు. అదే రోజు తుది జాబితాను ప్రకటిస్తారు. ఈ నెల 30న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగనుంది. డిసెంబర్ 3న ఫలితాలు వెలువడుతాయి.

## ఒకే లక్ష్యంతో ముందుకు సాగితే లక్ష్యం మీ ముంగిట్లో



(మొదటి పేజీ తరువాయి) సాధించి సక్సెస్ మీట్ జరుపుకుందాని చెప్పారు. గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. సీఎం కేసీఆర్ విజన్ వల్లే ఎస్టీ ఆంత్రప్రెన్యూర్స్ తయారవుతున్నారని చెప్పారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు మంత్రి కేసీఆర్ అన్నివిధాలు సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో అనే పార్టీలు, ప్రభుత్వాలను చూశామని గిరజనులను మాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. అయితే స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో గిరుజనులు అభివృద్ధి చెందారని తెలిపారు.

## కొత్తగూడెంలో బిఆర్ఎస్‌కు షాక్

(మొదటి పేజీ తరువాయి) ఖమ్మంలో తుమ్మల సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. చంద్రుగొండ తన నివాసంలో పార్టీని వీడనున్న సీనియర్ నాయకులు గాదె శివప్రసాద్, చాపలమడుగు లక్ష్మన్‌రావుతో పాటు కార్యకర్తలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏడుకొండలు మాట్లాడుతూ 2014 నుంచి బీఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్నాని, పార్టీ అభివృద్ధికి నేను చేస్తున్న కృషిని చూసి అప్పటి నాయకత్వం మండల పార్టీ ఉపాధ్యక్ష పదవి అప్పగించిందని, అనంతరం ప్రధాన కార్యదర్శిగా నియమించిందన్నారు. అప్పటి నుంచి తన సొంత ఖర్చులతో పార్టీ కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. ఇంత చేస్తున్నా మండల నాయకత్వం తనకు గుర్తింపు ఇవ్వకపోగా అవమానాలకు గురిచేసిందని ఆవేదన వ్యక్తంచేశారు. బీసి, దళిత బంధు పథకాల అబ్దిదారుల ఎంపికలో తనకు ఎటువంటి ప్రధాన్యతా ఇవ్వలేదని తెలిపారు. తనకు జరుగుతున్న అవమానాలను ఎమ్మెల్యే మెచ్చాకు వివరించినా స్పందించలేదన్నారు. బలహీన వర్గానికి చెందిన వాడినని చులకనగా చూశారని. అందుకే తనతో పాటు మండలంలో 200 మంది కార్యకర్తలు అధికార పార్టీని వీడుతున్నట్లు తెలిపారు. పార్టీ వీడినవారిలో నాయకలు గుంజా ఆంజనీయులు, చల్లా నరసింహారావు, ఖాశీ, డి. మల్లేష్, లచ్చు, రామారావు, ఉప్పతల భద్రమ్మ, రమణ తదితరులు ఉన్నారు

## మూడేళ్ల చిన్నారిపై దూసుకెళ్లిన బస్సు

### అక్కడికక్కడే మృతి చెందిన బాలుడు

**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** ఓ డ్రైవర్ నిర్లక్ష్యం ఓ చిన్నారి ప్రాణాలను బలితీసుకుంది. అక్కను స్కూల్ బస్సు ఎక్కించేందుకు తాతయ్యతో కలిసి సంతోషంగా వెళ్లిన ఓ చిన్నారి జీవితం విషాదంగా ముగిసింది. చిన్నారి పైన నుండి బస్సు వెళ్లడంతో ఓ ఆ బాలుడు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ దారుణ ఘటన హైదరాబాద్ శివారు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. వివారాలోకి వెళ్తే.. లక్ష్మారెడ్డి పాలెం లోని క్యాండోర్ షైన్ స్కూల్ బస్సు కుంట్లూరు గ్రామానికి నిత్యం విద్యార్థులను ఎక్కించుకునేదు వస్తుంది. అలానే ఈ రోజు ఉదయం కూడా స్కూల్ బస్సు కుంట్లూరు గ్రామానికి వచ్చింది. కాగా అదే పాఠశాలలో చదువుతున్న ఆ గ్రామినికి చెందిన ఓ విద్యార్థినిని స్కూల్ బస్సు ఎక్కించేందుకు హర్షపవన్ ఓ మూడు సంవత్సరాల బాలుడు తన తాతయ్యతో కలిసి బస్సు దగ్గరకు వెళ్ళాడు. కాగా ఆ బాలుడి అక్క బస్సు ఎక్కింది. అయితే అనుకోకుండా ఆ చిన్నారి బస్సు కింద పడ్డాడు. ఇది గమనించని డ్రైవర్ హర్షపవన్ పైన నుండి బస్సును పోనిచ్చాడు.

## తెలంగాణ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు




(మొదటి పేజీ తరువాయి) **హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):**తెలంగాణ రాష్ట్రంలో జరుగబోయే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సంసిద్దంగా ఉందని, కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని సిఎస్ శాంతికుమారి వెల్లడించారు. తెలంగాణలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని ప్రధాన ఎన్నికల అధికారికి శాంతి కుమారి వివరించారు. ఇప్పటి కే తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డిజిపిలతో సంప్రదింపులు జరిపి సరిహద్దు చెక్ పోస్ట్ లను కట్టుదిట్టం చేశామని వివరించారు. రాష్ట్రంలో నిఘా పెంచడం జరిగిందని దీని ఫలితంగా రూ. 385 కోట్ల మేర నగదు జప్తు చేయడం జరిగిందన్నారు. ఈ నెల 30న తెలంగాణతో పాటు దేశంలోని మరో 4 రాష్ట్రాలలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రాలు వాటి సరిహద్దు రాష్ట్రాలకు చెందిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, డిజిపిలతో.. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు ఎసి పాండే, అరుణ్ గోయెల్‌లు గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజిపి అంజనీ కుమార్‌లు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుండి వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్రంలోని 17 సరిహద్దు జిల్లాల్లో 166 సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశామన్నారు. తెలంగాణ సరిహద్దుల్లో పొరుగు రాష్ట్రాలు 154 సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేశాయని ఆమె తెలిపారు. సరిహద్దు రాష్ట్రాలతో సమర్ధవంతమైన సమన్వయం కోసం డీజీపీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామన్నారు. నవంబర్ 28వ తేదీ నుంచి పోలింగ్ జరిగే 30వ తేదీ వరకు రాష్ట్రంలో డ్రై డేగా ప్రకటించామన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా ప్రశాంతంగా ఉన్నాయని, సాధారణ నేర కార్యకలాపాలు కూడా తగ్గుముఖం పట్టాయని డీజీపీ అంజనీకుమార్ ఈసీ అధికారులకు తెలిపారు. ఇప్పటి వరకు 182 మందిని ముందస్తుగా అదుపులోకి తీసుకున్నామన్నారు. ఎన్నికలు జరగనున్న రాష్ట్రాల్లో ఏర్పాట్లపై ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. సరిహద్దుల్లో ప్రజల రాకపోకలకు అవకాశం లేకుండా పోలింగ్ తేదీకి ముందే సరిహద్దులను మూసివేయాలని, అత్యంత అప్రమత్తంగా ఉండాలని ప్రధాన కార్యదర్శులను ఆయన ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సిటి అండ్ ఎక్సైజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, సిఇఒ తెలంగాణ వికాస్ రాజ్, హోం ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, అదనపు డిజి మహేష్ భగవత్, జిఎడి సెక్రటరీ వి శేషాద్రి, సిఆర్‌పిఎఫ్ ఐజి చారు సిన్హా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం కరెప్షన్‌రావు కెసిఆర్



(మొదటి పేజీ తరువాయి) **హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** ముఖ్యమంత్రి కేసీఆర్‌పై టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి విరుచుకుపడ్డారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ కేసీఆర్ అంటే కాళేశ్వరం కరెప్షన్‌రావు అనే పరిస్థితి వచ్చిందని వ్యాఖ్యలు చేశారు. నాసిరకం పనులతో వేల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని మండిపడ్డారు. సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే మేడిగడ్డ ప్రాజెక్టు పిల్లర్లు కుంగిపోయాయన్నారు. 25వ పిల్లర్ నుంచి 1వ పిల్లర్ వరకు పూర్తిగా కుంగిపోయిందని తెలిపారు. పిల్లర్స్ రెండున్నర ఫీట్లు కుంగిపోయిందని అధికారులే స్వయంగా చెబుతున్నారన్నారు. మేడిగడ్డ సగం ప్రాజెక్టు కూల్చాల్సిన పరిస్థితి ఏర్పడిందని.. మిగతా సగం ప్రాజెక్టు పరిస్థితి కూడా సాంకేతిక నిపుణులు పరిశీలిస్తే తప్ప ఏంటనేది తెలుస్తుందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం చేసిన ఎల్ అండ్ టీ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని టీపీసీసీ చీఫ్ డిమాండ్ చేశారు. సంబంధిత ఇంజనీర్లు, సీడీఓపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతికి కాళేశ్వరం ప్రాజెక్టు బలైపోయిందన్నారు. గుడినీ గుడిలో లింగాన్ని దిగమింగిన కేసీఆర్‌ను తెలంగాణ సమాజం శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పాపం పండింది... కేసీఆర్ అవినీతి కుండ పగిలింది.. మేడిగడ్డ కుంగిందంటూ విరుచుకుపడ్డారు. లక్ష కోట్ల ప్రజాధనం గోదావరిలో పోసిన పన్నీరయిందన్నారు. బీఆర్ఎస్ అవినీతిని బీజేపీ కాపాడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీ అవినీతికి ప్రాజెక్టు బలైందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్ బలి తీసుకుంటే.. కేసీఆర్‌ను కాళేశ్వరం ప్రాజెక్టు బలి తీసుకుంటుందన్నారు. మహేశ్వరంలో సబితా ఇంద్రారెడ్డి ఓడిపోతారని బీఆర్ఎస్‌కు స్పష్టత వచ్చిందని తెలిపారు. అందుకే కేసీఆర్ కేంద్రం సహకారంతో కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో రాష్ట్రంలో కేసీఆర్‌ను ఓడించి తీరుతామని స్పష్టం చేశారు. మోడీ కంకణం కట్టుకుని కేసీఆర్‌ను గెలిపించాలనుకున్నా అది జరగదన్నారు. తమరెన్ని కుట్రలు చేసినా తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని.... కేసీఆర్‌ను పడగొడుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

## మణిపూర్ లో మళ్లీ ఉద్రిక్తతలు. .పోలీస్ అధికారి మృతి



(మొదటి పేజీ తరువాయి) ముఖ్యమంత్రి నివాసానికి అతి సమీపంలోనే జరగడం విశేషం. ఇండియా–మయన్మార్ సరిహద్దుల్లోని మోరే ప్రాంతంలో మిలి టెంట్లు ఓ పోలీస్ అధికారిని కాల్చిచంపారు. హెలీప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించడానికి సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ చింగ్‌థామ్ ఆనంద్ .. మోరే ప్రాంతానికి వెళ్లారు. ఈ క్రమంలో సమీపం లోని నివాస సముదాయాల నుంచి మిలిటెంట్లు ఆయనపై కాల్పులు జరిపారు. దీంతో అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇది పోలీసుల చేతకానిత నంతోనే జరిగిందని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి అరంబాయ్ తెంగోల్ అనే యువజన సంఘం ఆధ్వర్యంలో.. మణిపూర్ రైఫిల్స్ కాంప్లెక్స్‌లోని ఆయుధాలను తమకు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇంఫాల్‌లోని సీఎం అధికార నివాసం సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. ఆయుధాలను ఎత్తుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఆందోళనకారులు పెద్దసంఖ్యలో ఉండటంతో పోలీసులు తొలుత వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. అది సాధ్యం గాల్లోకి కాల్పులు జరిపారు. దీంతో ఆందోళనాకరులు చెదిరిపోయారు. ఈ ఘటన అనంతరం రాజధానిలో కర్ఫ్యూ విధించారు. కాగా, మోరే ప్రాంతంలో అదనపు బలగాలను మోహరించడాన్ని వ్యతిరేకిస్తూ కుకీ స్టుడెంట్స్ ఆర్గనైజేషన్ సంఘాలు 48 గంటల బంద్‌కు పిలుపునిచ్చాయి. బుధవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఆందోళన నిర్వహించారు. దీంతో మోరే పోలీస్ స్టేషన్‌కు అదనపు బలగాలను తరలించారు.

## త్వరలో కాంగ్రెస్‌లోకి మరిన్ని చేరికలు

### కోమటిరెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు



**హైదరాబాద్, నవంబర్ 2 (సమ సమాజం):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీలోకి త్వరలో చేరికలు ఉంటాయని మాజీ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల బీజేపీకి గుడ్ బై చెప్పిన ఆయన.. కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం తెలిసిందే. మునుకోడు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఆయన బరిలో దిగుతున్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి బాటలోనే తాజాగా మాజీ ఎంపీ వివేక్ వెంటకస్వామి కూడా బీజేపీని వీడి కాంగ్రెస్ తీర్థంపుచ్చుకోవడం తెలంగాణ రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మరో మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న ప్రచారం జరుగుతోంది. దీనిపై మాట్లాడిన కోమటిరెడ్డి.. కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడించడమే తమ లక్ష్యం అన్నారు. బీజేపీ–బీఆర్ఎస్ ఒక్కటేనని ప్రజలు అనుకుంటున్నారని అన్నారు. తెలంగాణలోని 119 అసెంబ్లీ స్థానాలకు ఒకే విడతలో నవంబరు 30న పోలింగ్ జరగనుంది. డిసెంబరు 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## బిసిలను అవమానించిన రాహుల్



(మొదటి పేజీ తరువాయి) ఆయుధంతో రాహుల్ గాంధీ, కేసీఆర్‌లు చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని కోరారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు ప్రకటించే తాయిలాల కోసం తాము ఆరాటపడడం లేదని బీసీలు నిరూపించుకోవాలన్నారు. బీసీలు తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవాలని అన్నారు.తెలంగాణలో జరిగిన ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ గల్లంతైన విషయాన్ని రాహుల్ గాంధీ గుర్తుంచుకోవాలన్నారు. బీసీల రిజర్వేషన్లను వ్యతిరేకించిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. బీసీ వ్యక్తి ప్రధాని అయితే రాహుల్ గాంధీ జీర్ణించుకోలేక పోతున్నారని వ్యాఖ్యలు చేశారు. ఓట్లకోసం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను రాహుల్ గాంధీ విరమించుకోవాలని హితవుపలికారు. 1358 ఓబీసీ శాసన సభ్యులు బీజేపీ తరపున గెలిచారని... 160 మందికి శాసనమండలి సభ్యులుగా అవకాశం ఇచ్చామని పేర్కొన్నారు. తెలంగాణలో ఈనెల 7న సాయంత్రం బీసీల ఆత్మగౌరవ సభ పేరుతో హైదరాబాద్ సభ నిర్వహించనున్నామని.. ఈ సభకు ప్రధాని మోదీ హాజరవుతారని ఎంపీ తెలిపారు. జనసేనతో పొత్తు బీజేపీకి లాభిస్తుందని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో జనసేన పోటీ నుంచి వైదొలగడం కారణంగా బీజేపీ అన్ని సీట్లు సాధించగలిగిందని తెలిపారు. జనసేనతో పొత్తు నేపథ్యంలో టికెట్ ఆశించిన బీజేపీ అభ్యర్థులు నిరాశ పడవద్దని సూచించారు. కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తుంది. పదవులు, అవకాశాలు చాలా వస్తాయన్నారు. తెలుగుదేశం పార్టీతో బీజేపీకి పొత్తు లేదని స్పష్టం చేశారు. తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం ఎవరికి మద్దతు ఇస్తుందో ప్రకటించలేదన్నారు. జనసేన ఎన్డీఏ భాగస్వామిగా ఉందని.. పొత్తు ధర్మాన్ని పాటించి సీట్ల సర్దుబాటు చేసుకుంటామన్నారు. నిన్న, మొన్నటి వరకు పార్టీ మారబోనంటూ వివేక్ వెంకటస్వామి స్వయంగా ప్రకటించారని.. ఇప్పుడు ఆయన మనసు మార్చుకుంటే మీరు

## కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచెన్న లక్ష్మారెడ్డి ఇంటిలో ఐటి అధికారులు సోదాలు



(మొదటి పేజీ తరువాయి) భారీ పోలీసు బందోబస్తు నడుమ సోదాలు చేస్తున్నారు. ఈ క్రమంలో సెక్యూరిటీ సిబ్బంది కేఎల్ఆర్ ఇంట్లోకి ఎవరిని అనుమతించడంలేదు. సమాచారం తెలుసుకున్న లక్ష్మారెడ్డి అనుచరులు, కార్యకర్తలు భారీగా ఇంటివద్దకు చేరుకుంటున్నారు. అలాగే బాలాపూర్‌లోని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ టిక్కెట్ ఆశావహురాలు, బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాతానర్సింహారెడ్డి ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. గురువారం తెల్లవారుజామున 5గంటలకు చేరుకుని పారిజాత కుమార్తె ఫోన్ స్వాధీనం చేసుకున్న అధికారులు? సోదాలు జరుపుతున్నారు. ప్రస్తుతం పారిజాతానర్సింహారెడ్డి తిరుపతిలో, ఆమె భర్త నర్సింహారెడ్డి ఢిల్లీలో ఉన్నారు.

## లిక్కర్ మీద లక్షకోట్లు సంపాదన

### జగన్ అక్రమాలకు ఇదే నిదర్శనం

తెలుగుమహిళ అధ్యక్షురాలు అనిత విమర్శలు

**విశాఖపట్టణం ,నవంబర్ 2 (సమ సమాజం):** లిక్కర్ మీద సీఎం జగన్ లక్ష కోట్లు సంపాదించారని తెలుగు మహిళా అధ్యక్షురాలు అనిత విమర్శించారు. సంపూర్ణ మద్యనిషేధం పేరుతో మహిళలను మభ్య పెట్టారని అనిత మీడియాతో అన్నారు. దమ్ముంటే మద్యం స్కాంపై సీబీఐ విచారణ జరిపించాలన్నారు. కావల్సిన మద్యం బ్రాండ్స్ ఏపీలో ఉండవు. ఏపీలో ఉన్న బ్రాండ్స్ ప్రపంచంలో ఉండవు. ఎన్నికల ముందు మద్యపాన నిషేధం అన్నారు.. ఆ తర్వాత దశల వారీగా మద్యపాన నిషేధం అన్నారు... ఈ మాట కూడా తప్పారు. మద్యపాన నిషేధం చేసిన తర్వాతే ఓట్లు అడుగుతామని జగన్ అన్నారు.. ఆ మాట మీద ఉంటారా?, మద్యం మీద పురంధేశ్వరి మాట్లాడితే విజయ సాయిరెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని తప్పుపట్టారు. చంద్రబాబుకి మధ్యంతర బెయిల్ రావడం అందరికీ సంతోషంగా ఉంది. రెండు తెలుగు రాష్ట్రాలూ చంద్రబాబుకు నీరాజనం పట్టారు. రాజమండ్రి నుంచి ఇంటికి చేరడానికి 14 గంటల సమయం పట్టింది. బెయిల్ వచ్చే ముందు రోజు కూడా అక్రమ కేసులు పెట్టారు. మద్యంలో అవినీతి చేసి జగన్ లక్ష కోట్లు సంపాదించారు. ఇపుడు చంద్రబాబు, కొల్లు రవీంద్రపై కేసులు పెడతారా?, ఒకవేళ కేసు పెడితే అప్పటి ఐఏఎస్ అధికారి అజయ్ కల్లం రెడ్డిపై పెట్టాలి. డబ్బు మదం ఉన్న వాళ్లే మద్యం తాగుతారన్న మంత్రి బొత్స వ్యాఖ్యలు తప్పు బడుతున్నాం. ఎంతో రాజకీయ అనుభవం ఉన్న బొత్స... వైసీపీలోకి వచ్చిన తర్వాత ఆయన సీనియారిటీ తగ్గింది‘ అని అనిత వ్యాఖ్యానించారు.

Edited, Printed, Published & owned by *GOSUKONDA PRUDHVIRAJU*, Published From, Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, TELANGANA, Printed at *Panidhar PUBLICATIONS.* Flot n.o. 6 W.P, Sriramanuja nagar colony, Munganoor, Abdullapurmet, Rangareddy- 501511, *Editor: GOSUKONDA PRUDHVIRAJU*,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in